News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్ర కాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :294 | ఖమ్మం | ఆదివారం, డిసెంబర్ 8, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## యువతకు ఉద్యోగాలిచ్చి రుణం తీర్చుకుంటున్నాం

- ఏం చేద్దామన్నా భారాస నేతలు అడ్డుకుంటున్నారు
- ఓడిపోగానే ఫాంహౌస్‌లో ఉండిపోవడం కేసీఆర్‌కు తగదు
- సంక్రాంతి తరువాత రైతు ఖాతాలో రైతుభరోసా సొమ్ము
- గోదావరి జలాలను మూసీలో పారించే బాధ్యత నాది
- నల్గొండ సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- భాజపా పాలిత రాష్ట్రాల్లో ఏడాదిలో 55 వేల ఉద్యోగాలిచ్చారా అని నడ్డాకు సవాల్

వివరాలు 2లో..

సోషల్ మీడియాలో నన్ను ఎంత తిట్టినా.. మూసీ పునరుజ్జీవం చేసి తీరతాను. మూసీ ప్రక్షాళన వద్దంటే దాని పరీవాహకప్రాంతంలో భారాసకు డిపాజిట్లు కూడా రావు. మూసీ ప్రాజెక్టు పూర్తిచేసే బాధ్యత నాది. అడ్డు వచ్చిన వారి సంగతి ప్రజలు చూసుకోండి. వద్దనే వారికి గోరీ కట్టే శక్తి మీకు ఉంది. మూసీ ప్రక్షాళన చేయాలో.. వద్దో అనుభవం కలిగిన కేసీఆర్ చెప్పాలి

సీఎం రేవంత్‌రెడ్డి



## గ్యారంటీలు అమలు చేయకుండా గారడీలు



- అన్ని వర్గాలను మభ్యపెడుతున్న రేవంత్ ప్రభుత్వం
- ఇక్కడా కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోవడం ఖాయం
- భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వ్యాఖ్యలు
- రేవంత్, కేసీఆర్.. కవల పిల్లలన్న కిషన్‌రెడ్డి
- సంక్రాంతి తర్వాత హామీలపై నిలదీస్తామన్న సంజయ్

తెలంగాణలో ప్రతి ఆటోడ్రైవర్‌కు రూ.12 వేలు ఇస్తామన్న హామీ ఏమైంది? రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ సంగతేంటి. రైతు భరోసా ఎకరానికి రూ.15 వేలు ఇవ్వలేదు. రైతు కూలీలకు రూ.12 వేలు వట్టిమాటే. మహిళలకు రూ.2,500, షాదీముబారక్ కింద రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్న హామీ నెరవేరలేదు.

జేపీ నడ్డా

వివరాలు 2లో..



కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణ, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్‌లలో.. ఇచ్చిన హామీలేవీ నెరవేర్చకుండా గారడీలు చేస్తూ ఆ పార్టీ ప్రజలను మోసం చేస్తోందని కేంద్ర మంత్రి, భాజపా జాతీయ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా ఆక్షేపించారు. తెలంగాణలో రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాలను మభ్యపెడుతూ.. హామీలను పూర్తిచేయడం లేదని రేవంత్‌రెడ్డి సర్కారుపై విమర్శలు గుప్పించారు. 'కాంగ్రెస్ ఏడాది వైఫల్యాలు' పేరుతో హైదరాబాద్ సరూర్‌నగర్‌లో శనివారం నిర్వహించిన భాజపా బహిరంగ సభలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర ముఖ్య నేతలతో కలిసి జేపీ నడ్డా పాల్గొని ప్రసంగించారు. 'ఇవ్వని హామీలను కూడా భాజపా నెరవేరుస్తుంది.

## గతేడాది మాకు గడ్డు కాలం



- అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఓటమి
- పార్లమెంటులో ఒక్క సీటూ రాలేదు
- కవితను ఐదు నెలలు జైల్లో పెట్టారు
- 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారు
- పార్టీ స్థాపించిన పాతికేళ్లలో దయనీయ స్థితి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: గత సంవత్సరం బీఆర్ఎస్ పార్టీకి అత్యంత గడ్డు కాలమని, పార్టీ స్థాపించిన పాతికేళ్లలో ఇంతటి దయనీయ స్థితి ఎప్పుడూ రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ అన్నారు. శనివారం (డిసెంబర్ 7) తెలంగాణ భవన్ లో

వివరాలు 2లో..

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి

### కేసీఆర్‌ను స్వయంగా ఆహ్వానించిన మంత్రి పొన్నం

- ఎర్రవల్లి ఫాంహౌస్‌లో కేసీఆర్‌ను కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్
- తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు కేసీఆర్‌ను ఆహ్వానించిన పొన్నం
- ఫాంహౌస్‌కు వచ్చిన మంత్రిని సాదరంగా ఆహ్వానించిన కేసీఆర్
- ఎల్లుండి సచివాలయ ప్రాంగణంలో విగ్రహావిష్కరణ

వివరాలు 2లో..



## జగన్ తో పాటు అదానీని కూడా అరెస్ట్ చేయాల్సి వస్తుందని భయపడుతున్నారా?



- సోలార్ విద్యుత్ ఒప్పందాలపై విచారణ ఎందుకు జరపడం లేదని షర్మిల ప్రశ్న
- జగన్ లంచాలు తీసుకున్నారని అమెరికా దర్యాప్తు సంస్థలు నివేదికలు ఇచ్చాయని వ్యాఖ్య
- ఈ ముడుపుల అంశంపై ఫాస్ట్ ట్రాక్ విచారణ జరపాలని డిమాండ్

వివరాలు 2లో..

## నిర్మాత దిల్ రాజుకి కీలక బాధ్యతలు అప్పగించిన తెలంగాణ సర్కార్..

- రెండేళ్ల పాటు కీలక బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన సీఎస్
- స్వస్థలం నిజామాబాద్ జిల్లా నర్సింగ్ పల్లి
- అసలు పేరు వెంకటరమణా రెడ్డి

వివరాలు 2లో..




## తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో భూప్రకంపనలు

కౌకుంట్ల మండలం దాసరపల్లె కేంద్రంగా ప్రకంపనలు

రిక్టర్ స్కేల్‌పై తీవ్రతను 3గా గుర్తించిన అధికారులు

ఇటీవలే ములుగు జిల్లా కేంద్రంగా ప్రకంపనలు




తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో శనివారం భూప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేల్‌పై వీటి తీవ్రత 3గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. కౌకుంట్ల మండలం దాసరపల్లె కేం ద్రంగా మధ్యాహ్నం 12.15 గంటలకు ప్రకంపనలు


వివరాలు 2లో..

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నిలిపేయండి

రేపు సచివాలయ ప్రాంగణంలో విగ్రహావిష్కరణ

విగ్రహం రూపు మార్చడంపై పిటిషనర్ అభ్యంతరం

తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయన్న పిటిషనర్




సచివాలయం లో ఈ నెల 9న జరగను న్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ అంశంపై హైకోర్టులో పిటిషన్ దాఖ లైంది. ఎల్లుండి జరగనున్న విగ్రహావి ష్కరణ కార్యక్రమాన్ని నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ జూలూరి గౌరీశంకర్ ఆ పిటిషన్‌లో హైకోర్టును కోరారు. తెలంగాణ

వివరాలు 2లో..

## వాళ్లే నిజమైన హీరోలు... వారిని గౌరవించండి

- ఏపీలో నేడు మెగా పేరెంట్-టీచర్ మీటింగ్
- కడప కార్పొరేషన్ హైస్కూల్లో సమావేశానికి హాజరైన పవన్
- విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

వివరాలు 2లో..



# యువతకు ఉద్యోగాలిచ్చి రుణం తీర్చుకుంటున్నాం

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ ఏర్పడింది నాలుగు కోట్ల ప్రజల కోసమా, కేసీఆర్ కుటుంబంలోని నలుగురి కోసమా.. అనేది భారాస నాయకులు ఆత్మపరిశీలన చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. గెలిస్తే ఉప్పొంగిపోయి.. ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌కు పరిమితం కావడం కేసీఆర్ అనుభవానికి తగిన పని కాదని హితవు పలికారు. 'ఉద్యోగాల కోసమే తెలంగాణ ఉద్యమం జరిగింది. 1200 మంది ఆత్మబలిదానాలతో ఏర్పడిన ఈ రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చి రుణం తీర్చుకోవద్దా?' అని ప్రశ్నించారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ రాష్ట్రంలోనూ మొదటి ఏడాదిలో 55 వేల ఉద్యోగాలిచ్చిన ప్రభుత్వమే లేదని స్పష్టంచేశారు ఉమ్మడి నల్గొండ జిల్లాలో శనివారం పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సీఎం.. నల్గొండలోని గంధంవారిగూడెంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన విజయోత్సవాల బహిరంగసభలో ప్రసంగించారు. ప్రభుత్వ నిర్ణయాలు నచ్చకపోతే కేసీఆర్ మాట్లాడాల్సింది పోయి.. ఒక గాలిబ్యాచ్‌ను తమపై వదిలారని ఆరోపించారు. తాము ఏం చేసినా వద్దనడం తప్ప వాళ్లకు ఇంకొకటి తెలియడంలేదని ఆక్షేపించారు. హైదరాబాద్ వచ్చిన భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా చేసిన వ్యాఖ్యలపైనా సీఎం మండిపడ్డారు. 'భాజపా అధ్యక్షుడు నడ్డా గారూ.. మా అడ్డాకు వచ్చి అడ్డగోలుగా మాట్లాడకండి. మీ పార్టీ అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలోనైనా ఒక్క ఏడాదిలోనే 55,143 ఉద్యోగాలను భర్తీ చేశారా? ఇన్ని ఉద్యోగాలిచ్చినట్లు నిరూపిస్తే దిల్లీ నడిబజారులో తలవంచుకుని మీకు క్షమాపణ చెబుతా. లేకపోతే మీరు మా రాష్ట్రాన్ని అభినందించండి చాలు. కేటీఆర్, హరీశ్‌రావు అంటున్న మాటలనే ఈటల కాపీ కొడుతున్నారు' అంటూ రేవంత్‌రెడ్డి విమర్శించారు.

### మీరెందుకు బయటికి రారు?

"కేసీఆర్.. మీరెప్పుడైనా ప్రతిపక్ష నేత పాత్ర పోషించారా? మీ వయసును, అనుభవాన్ని తెలంగాణ ప్రజల కోసం ఏ రోజైనా వినియోగించారా? మేం అందరం ఓడినా ప్రజల్లో ఉండలేదా? గతంలో కాంగ్రెస్ ఓడినా.. సీనియర్ నాయకులు, జానారెడ్డి, భట్టి విక్రమార్కలు.. నిరంతరం ప్రతిపక్షం తరపున శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీశారు. భట్టి కేవలం ఐదుగురు ఎమ్మెల్యేలతో సభలో మీతో కొట్లాడారు. సమస్యలను శాసనసభలో ప్రస్తావించడానికి ఎమ్మెల్యేల సంఖ్య ముఖ్యం కాదు. గతంలో మేం అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినా.. తర్వాత పార్లమెంటు ఎన్నికల్లో గెలిచి లోక్‌సభలో ప్రతిపక్ష పాత్ర పోషించాం. ప్రతిపక్ష నేతగా ఏడాది పూర్తయిన సందర్భంగా కేసీఆర్ ఆత్మపరిశీలన చేసుకోండి. మీరెందుకు బయటికి రావడం లేదు?

### ఏం చేద్దామన్నా మోకాలడ్డుతున్నారు

మీ పార్టీ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు అన్నిటికీ మోకాలడ్డుతున్నారు. మా ప్రభుత్వం పరిశ్రమలు పెడతామంటే వద్దంటారు. మూసీ బాగు చేస్తామంటే కుదరదంటారు. ఫాక్స్‌కాన్ పెట్టుబడులు తెస్తే వద్దంటారు. పరీక్షలు పెట్టి.. ఉద్యోగాలు భర్తీ చేస్తామంటే కూడా అడ్డుకుంటే తెలంగాణ సమాజం ఎలా ముందుకు వెళుతుందో ఆలోచించండి. మీ కుటుంబంలోని నలుగురి కోసమే తెలంగాణ పిల్లలు ప్రాణత్యాగం చేయలేదు. అందుకే యువతకు ఉద్యోగాలిచ్చి వారి రుణం తీర్చుకుంటున్నాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే నల్గొండలో వేలమందికి ఉద్యోగాలొచ్చాయి. ఏ శాఖలో ఎన్ని ఉద్యోగాలిచ్చామో శాసనసభలో చెబుతాం.

### ఎవరో ఏదో చెబితే రైతులారా నమ్మకండి..

సంక్రాంతి తరువాత రైతుభరోసా సొమ్ము ఖాతాల్లో పడుతుంది. అన్నదాతలారా.. ఎవరో ఏదో చెబితే నమ్మకండి. మీ ఖాతాల్లో సొమ్ము గలగల పడుతుంటే.. భారాస వాళ్ల గుండెలు లబలబ కొట్టుకోవాలి. రాష్ట్రాన్ని కేసీఆర్ ఎంత భ్రష్టు పట్టించారో తెలంగాణ ఆర్థికవేత్తలు ఆలోచించాలి. ఆయన చేసిన రూ.7 లక్షల కోట్ల అప్పులకు నెలకు రూ.6500 కోట్ల కిస్తీలు కడుతున్నాం. ఇలా ఇప్పటికే రూ.65 వేల కోట్లు చెల్లించాం. సన్నాలు పండిస్తే.. చివరి గింజ వరకూ బోనస్ ఇచ్చి కొనే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. నమ్మకంగా సన్నాల పంటను కొనసాగిస్తే.. ఆ బియ్యాన్ని పేదలకు రేషన్‌కార్డులపై ఇస్తాం. ఇటీవల కేంద్రమంత్రి గడ్కరీ దగ్గరకు వెళ్లినప్పుడు.. నేను రీజినల్ రింగురోడ్డు అడిగితే, నల్గొండకు ఔటర్ రింగురోడ్డు కావాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. వీటన్నిటినీ అభివృద్ధి చేసే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది. ఫ్యూచర్‌సిటీ నిర్మించి, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ గడ్డ ముందుభాగాన నిలబడింది. మలిదశ ఉద్యమంలో.. కోమటిరెడ్డి తెలంగాణ వచ్చే వరకూ తనకు మంత్రిపదవి వద్దని త్యాగం చేశారు. రాష్ట్రం కోసం ఆత్మ బలిదానం చేసుకున్న శ్రీకాంతాచారి ఈ ప్రాంతానికి చెందినవారే.

### ప్రాజెక్టుల పూర్తికి ఎన్ని కోట్లయినా ఇస్తాం

వై.ఎస్. సీఎంగా ఉన్నప్పుడు ఎస్‌ఎల్‌బీసీ సహా ఈ ప్రాంత ప్రాజెక్టుల నిర్మాణం ప్రారంభించారు. ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్‌ను పూర్తిచేసి 500కి పైగా గ్రామాలకు తాగునీరివ్వడం ద్వారా ఫ్లోరైడ్‌ను తరిమికొట్టాలని ఆనాడు ప్రణాళికలు రచించారు. కానీ కేసీఆర్ పదేళ్ల పాలనలో ఈ ప్రాజెక్టులు పూర్తికాలేదు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయం కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండ ఎక్కువ నిర్లక్ష్యానికి గురైంది. మొన్నటి ఎన్నికల్లో మొత్తం 12 సీట్లలో 11 చోట్ల కాంగ్రెస్‌నే గెలిపించి, అత్యధిక మెజార్టీ ఇవ్వడం ద్వారా నల్గొండలో పార్టీ జెండాను రెపరెపలాడించిన ఘనత కార్యకర్తలది. మీ బిడ్డ ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి సాగునీటిశాఖ అప్పగించాం. ఎస్‌ఎల్‌బీసీ, మునుగోడు, దేవరకొండ.. అన్ని ప్రాజెక్టులు పూర్తిచేయడానికి ఎన్ని రూ.వేల కోట్లయినా తీసుకోండని ఆర్థికమంత్రి భట్టి అనుమతించారు. ఇవన్నీ పూర్తిచేసి నల్గొండ జిల్లాను సస్యశ్యామలం చేస్తాం. దేశానికే ఆదర్శంగా నిలబెడతాం. నల్గొండ జిల్లాలో 5.12 లక్షల ఎకరాల్లో వరి వేస్తే.. అందులో 2.70 లక్షల ఎకరాల్లో సన్నాలు పండించి తెలంగాణలోనే ఈ జిల్లా అగ్రస్థానంలో నిలిచింది" అని సీఎం పేర్కొన్నారు.

### దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ

ఏడాది పాలనలో ఆరు నెలలు ఎన్నికలకు పోగా.. మిగిలిన సమయంలోనే ఆరు గ్యారంటీలను సమర్థంగా అమలు చేశాం. రాబోయే నాలుగేళ్లలో దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ మారబోతోంది. పదేళ్లు పాలించిన భారాస నేతలు నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారు. ఏడాదికి ఒక్క కి.మీ. చొప్పున తవ్వినా ఈపాటికి శ్రీశైలం సొరంగ మార్గం పూర్తయ్యేది. బ్రాహ్మణవెల్లంల, డిండి, నక్కలగండి ప్రాజెక్టులను పూర్తి చేయలేకపోయారు. 2022లో వైటీపీఎస్‌కు హరిత ట్రైబ్యునల్ అభ్యంతరం చెబితే పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టి అనుమతులు సాధించాం. ప్రస్తుతం విద్యుదుత్పత్తిని ప్రారంభించి గ్రిడ్‌కు అనుసంధానించాం. పేదింటి బిడ్డల చదువు కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రారంభిస్తున్నాం. గత ప్రభుత్వం సంక్షేమ వసతిగృహాలకు ఏడాదికి రూ.70 కోట్లు ఖర్చు చేస్తే.. మేము ఏడాదిలోనే రూ.5 వేల కోట్లు కేటాయించాం.

### 4 లక్షల ఎకరాలకు సాగునీరు

సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి ఏడాది పూర్తయిన రోజునే నల్గొండ వేదికగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉంది. వైఎస్ హయాంలో ఎస్‌ఎల్‌బీసీ ప్రాజెక్టును 65%, బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు 70% పూర్తి చేస్తే.. ఆ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ నాపై కోపంతో, నల్గొండ ప్రజలపై కక్షతో వాటిని పూర్తి చేయలేదు. రూ.లక్ష కోట్లతో 'కూళేశ్వరాన్ని' నిర్మించారు తప్ప రూ.2 వేల కోట్లను ఎస్‌ఎల్‌బీసీకి కేటాయించలేకపోయారు. ఎస్‌ఎల్‌బీసీ సొరంగమార్గాన్ని పూర్తి చేసి ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 4 లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. దీనికి 'ఆర్ఆర్'(రాజశేఖర్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి) పేరు పెడతాం. నల్గొండకు దంత వైద్యకళాశాలను మంజూరు చేయడంతోపాటు మూసీ ప్రక్షాళనను త్వరితగతిన చేపట్టాలని సీఎంను కోరుతున్నా.

### నాలుగేళ్లలో ప్రాజెక్టులన్నీ పూర్తి

దేవరకొండ ఎస్‌ఎల్‌బీసీ సొరంగంలో 9.5 కి.మీ. మేర పనులు మిగిలాయి. ప్రపంచంలోని ఆధునిక సాంకేతికతతో త్వరలో 3 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. మూసీ నది కింద మూడు కాలువలను మంజూరు చేస్తాం. సాంకేతిక కారణాల వల్ల 1.2 టీఎంసీలతో గంధమల్ల రిజర్వాయర్‌ను నిర్మిస్తున్నాం. నాగార్జునసాగర్ ప్రాజెక్టుపై ఉన్న లిఫ్ట్ మరమ్మతులను 100 శాతం పూర్తి చేస్తాం. నక్కలగండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్, నెల్లికల్ లిఫ్ట్ రెండో దశ పనులు, డిండి ప్రాజెక్టులను సైతం వచ్చే నాలుగేళ్లలో పూర్తి చేస్తాం.

# గ్యారంటీలు అమలు చేయకుండా గారడీలు

- మొదటి పేజి తరువాయి

ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ పూర్తి చేయదు' అని పేర్కొన్నారు. "రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు చేస్తున్న ధోకాపై పోరాడేందుకు భాజపా సిద్ధమైంది. డిసెంబరు 1 నుంచి 7 వరకు అన్ని జిల్లాలు, గ్రామాల్లో భాజపా కార్యకర్తలు జనచైతన్య కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టారు. దేశ చరిత్రలో వరుసగా మూడోసారి ప్రధానమంత్రి అయిన వ్యక్తి నరేంద్రమోదీ మాత్రమే. భాజపా ప్రత్యక్షంగా 13 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. మొత్తం 19 రాష్ట్రాల్లో భాజపా కూటమి ప్రభుత్వాలు నడుస్తున్నాయి. భాజపా ఒకసారి అధికారంలోకి వస్తే పదేపదే ప్రజాదరణ పొంది మళ్లీ అధికారం చేపడుతోంది. కాంగ్రెస్ మాత్రం అనేక రాష్ట్రాల్లో తుడిచిపెట్టుకుపోయింది. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లోనూ ఇదే జరుగుతుంది. భవిష్యత్తు భాజపాదే.

### తెలంగాణకు రూ.1.1 లక్షల కోట్లు ఇచ్చాం

తెలంగాణకు కేంద్రం రూ.1.1 లక్షల కోట్లు ఇచ్చింది. స్మార్ట్‌సిటీల కింద వరంగల్, కరీంనగర్‌లకు భారీగా నిధులు ఇవ్వడంతో పాటు మిత్ర పథకం కింద జౌళి పార్కు ఏర్పాటుచేసింది. రైల్వే లైన్లు, మూడు వందేభారత్‌లు, భారత్ మాలా ప్రాజెక్టు కింద హైదరాబాద్– ఇండౌర్, సూరత్– చెన్నై, హైదరాబాద్– విశాఖపట్నం జాతీయ రహదారులు, బీబీనగర్‌లో ఎయిమ్స్ వంటి ప్రాజెక్టులను రాష్ట్రానికి ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చారు" అని జేపీ నడ్డా వివరించారు. త్వరలో మన దేశం ప్రపంచ మూడో ఆర్థిక శక్తిగా ఎదుగుతుందని, అందులో తెలంగాణ కూడా భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.

### రాష్ట్రంలో 'ఆర్‌కే' పాలన: బండి సంజయ్

తెలంగాణలో ఆర్‌కే (రేవంత్, కేసీఆర్) పాలన నడుస్తోందని కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. 'కాంగ్రెస్ సర్కారుకు సంక్రాంతి డెడ్‌లైన్. ఆ తర్వాత ఆ పార్టీ నాయకులను రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అడ్డుకుని హామీలపై ప్రశ్నిస్తాం' అని బహిరంగసభలో హెచ్చరించారు. "ఇప్పటికిప్పుడు ఎన్నికలు వస్తే భాజపా అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్ మూడో స్థానానికి దిగజారుతుందని సర్వేలు చెబుతున్నాయి. కేసులకు భయపడి భారాస క్యాడర్ బయటకు రావడం లేదు. మనం కొట్లాడితే రేవంత్ సీఎం అయ్యారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, సనాతన ధర్మం కోసం ఆయన ఏనాడైనా పోరాటం చేశారా? ఆయనపై ఏమైనా కేసులున్నాయా.. ఓటుకు నోటు కేసు మాత్రమే ఉంది. కానీ భాజపా కార్యకర్తలపై వందల కేసులు నమోదయ్యాయి. రేవంత్‌ను సీఎంగా ప్రజలు అంగీకరించడం లేదు. ఆరు గ్యారంటీలు ఎక్కడ అమలయ్యాయో ఆయన చూపించాలి. మహా అంటే 20 వేల ఉద్యోగాలిచ్చి.. 50 వేల కొలువులిచ్చినట్లు అబద్ధం చెబుతున్నారు. కొత్త కొత్త జీఓలు తెచ్చి నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.7 వేల కోట్లు ఉన్నాయి. గురుకులాలను గాలికొదిలేశారు. కాంగ్రెస్ ఒక వర్గానికి కొమ్ము కాస్తోంది. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని చూస్తున్నారు. ఈసారి జీహెచ్‌ఎంసీ మీద భాజపా జెండా ఎగరడం ఖాయం. కేంద్రం నిధులతో కట్టే ఇందిరమ్మ ఇళ్ల వద్ద నరేంద్రమోదీ ఫొటో పెట్టాలి" అని సంజయ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీలు లక్ష్మణ్, డీకే అరుణ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు, ధర్మపురి అర్వింద్, నగేశ్, పార్టీ నేతలు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, కాసం వెంకటేశ్వర్లు, పొంగులేటి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ హయాంలో ఆర్థిక సంక్షోభం: కిషన్‌రెడ్డి

భాజపాతోనే తెలంగాణ అభివృద్ధి జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. గతంలో మాదిరిగానే రాష్ట్రంలో అవినీతి, కుటుంబ పాలన కొనసాగుతోందని బహిరంగ సభలో ఆరోపించారు. "తెలంగాణ రాష్ట్రం.. కేసీఆర్ నాయకత్వంలో అనేక విధాలుగా నష్టపోయింది. ఆరు గ్యారంటీలు, 420 హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఏడాది పాలనలో వాటిని అమలు చేయలేదు. కాంగ్రెస్ పాలనలోనూ ప్రజలు ఆశించిన మార్పు రాలేదు. తెలంగాణ వచ్చాక ఎవరికీ మేలు జరగలేదు. లక్ష్యాలు నెరవేరలేదు. భారాస, కాంగ్రెస్ ఒకే తాను ముక్కలు. కేసీఆర్, రేవంత్‌రెడ్డి కవల పిల్లలు. కేసీఆర్ మాదిరే రేవంత్‌రెడ్డి అహంకార పూరిత, అవినీతి పాలన సాగిస్తున్నారు. నిజమైన మార్పు రావాలంటే.. నిజమైన ప్రజా ప్రభుత్వం రావాలంటే భాజపాతో మాత్రమే సాధ్యం. కాంగ్రెస్ హయాంలో ఆర్థిక సంక్షోభం వచ్చింది. వంద రోజులు పోయి ఏడాది అయినా పింఛన్‌ను రూ.4 వేలకు పెంచలేదు. కొత్త రేషన్‌కార్డులు లేవు. కొత్త పింఛన్లు ఇవ్వలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలిపించి.. భాజపా బలపడాలని ప్రజలు కోరుకున్నారు. హామీల అమలుపై కాంగ్రెస్ సర్కారు మీద సమర శంఖంపూరించాం. తెలంగాణ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. భాజపాకు మద్దతివ్వాలని కోరుతున్నా. ఎన్నికలు ఎప్పుడు జరిగినా భాజపా అధికారంలో వస్తుంది" అని కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# వాళ్లే నిజమైన హీరోలు... వారిని గౌరవించండి

ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వినూత్న రీతిలో తీసుకువచ్చిన కార్యక్రమం మెగా పేరెంట్–టీచర్ మీటింగ్. రాష్ట్రంలో ఉన్న దాదాపు 45 వేల ప్రభుత్వ పాఠశాలల్లో నేడు ఈ పేరెంట్–టీచర్ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ బాపట్ల మున్సిపల్ హైస్కూల్ లో జరిగిన సమావేశానికి హాజరు కాగా... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కడపలోని కార్పొరేషన్ హైస్కూల్ లో జరిగిన సమావేశానికి హాజరయ్యారు.

పవన్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ఓ తరగతి గదిలో విద్యార్థులను పరిచయం చేసుకున్నారు. వారు ఎలా చదువుతున్నారు, పాఠ్యాంశాలు ఎలా ఉన్నాయి? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేరెంట్–టీచర్ మీటింగ్ లో పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పేరెంట్–టీచర్ మీటింగ్ కోసం తాను కడపను ఎంచుకోవడానికి కారణం ఉందని, ఇది ఎక్కువ గ్రంథాలయాలు ఉన్న నేల అని పవన్ కల్యాణ్ వెల్లడించారు. కడప చదువుల గడ్డ అని అభివర్ణించారు. సింహం గడ్డం గీసుకుంటుంది నేను గీసుకోను అని డైలాగులు చెబితే వెనుక రీరికార్డింగులు వస్తాయని,

హీరో నడిచినా దానికి రీరికార్డింగ్ ఉంటుందని... కానీ కార్గిల్ లో చనిపోయినవారికి, టీచర్లకు రీరికార్డింగులు ఉండవని అన్నారు. కానీ సైనికులు, టీచర్లే నిజమైన హీరోలు అని, వాళ్లను గౌరవించాలని పిలుపునిచ్చారు. మనం హీరోలను చూసుకోవాల్సింది సినిమాల్లో నటించే వారిలో కాదు.... మీ టీచర్లలో హీరోలను చూసుకోండి అని విద్యార్థులకు సూచించారు. టీచర్లకు ఎక్కువ వేతనం వచ్చే రోజు రావాలని తాను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని... ఇది ఎంతవరకు సాధ్యమో తెలియదుకానీ, ఆ దిశగా తాను ప్రయత్నం చేస్తానని మాటిచ్చారు. టీచర్లకు కూడా పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అవసరం అని, తరగతి గదుల్లో పాఠాలు చెప్పడం ద్వారా వారు అలసిపోతుంటారని పవన్ కల్యాణ్ వివరించారు.

ఇక, పిల్లలు సోషల్ మీడియా తక్కువగా వాడేలా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని స్పష్టం చేశారు. స్మార్ట్ ఫోన్ ను చదువు కోసం, అభివృద్ధి చెందడం కోసం వాడుతున్నారా, లేక చెడు మార్గాల వైపు వెళ్లేందుకు వాడుతున్నారా అనేది గమనిస్తుండాలని సూచించారు.

విద్యార్థులు, పాఠశాలల సమస్యలపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, నిధులు తక్కువే అయినా సమస్యల పరిష్కారానికి దారులు వెదుకుతామని చెప్పారు. ఎవరైనా పాఠశాలల స్థలాలను ఆక్రమిస్తే గూండా యాక్ట్ కింద కేసులు పెట్టడం జరుగుతుందని పవన్ హెచ్చరించారు.

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నిలిపేయండి

- మొదటి పేజి తరువాయి

తల్లి విగ్రహం రూపు మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. విగ్రహం రూపు మార్చడం ద్వారా తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆయన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలను కూడా మార్చకుండా చూడాలని కోరారు.గౌరీశంకర్ దాఖలు చేసిన పిటిషన్ హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉందని తెలుస్తోంది. కాగా, సచివాలయం ప్రాంగణంలో ఈ నెల 9న కొత్తగా తీర్చిదిద్దిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ విగ్రహావిష్కరణకు ప్రభుత్వం ప్రతిపక్ష నేత, కేంద్రమంత్రులను కూడా ఆహ్వానించింది.

## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి

తెలంగాణ సెక్రటేరియట్ ఆవరణలో.. 2024, డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్ర మం ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఈ వేడుకకు.. ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌ను స్వయంగా ఆహ్వానించారు మంత్రి పొన్నం ప్రభాకర్. వేడుకకు తప్పకుండా రావాలని.. పార్టీలకు అతీతంగా తెలంగాణ తల్లిని గౌరవించుకోవాలంటూ ఆహ్వానించారాయన. కేసీఆర్‌ను ఆహ్వానించ డానికి ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి చేరుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్ బృందాన్ని మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు వంశీధర్ రావు తదితరులు.. సాదర స్వాగతం పలికారు. తన నివాసానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు లంచ్ ఆతిథ్యమిచ్చి కేసీఆర్ గౌరవించారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సందర్భంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన ఉద్యమ జ్ఞాపకాలను ఇరువురు నేతలు నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ వెంట ప్రభుత్వ ప్రోటోకాల్ ప్రజా సంబంధాల సలహాదారుడు హర్కర వేణుగోపాల్, డిపార్ట్మెంట్ ఆఫ్ ప్రోటోకాల్ డైరెక్టర్ వెంకట్రావు తదితరులున్నారు.

సెక్రటేరియెట్ లో ఏర్పాటు చేసే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రముఖ శిల్పి రమణారెడ్డి బృందం రూపొందిస్తున్నది. 17 అడుగుల ఈ కాంస్య విగ్రహాన్ని ఇప్పటికే సెక్రటేరియెట్ ప్రాంగణానికి తరలించారు. విగ్రహం ఎత్తు 17 అడుగులు కాగా.. కింద గద్దె మరో 3 అడుగులతో రూపొందించారు. తెలంగాణ తల్లి నూతన శిల్పం తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ఉంటుందని శిల్పి రమణా రెడ్డి శుక్రవారం మీడియాకు తెలిపారు.

"తాజా తెలంగాణ తల్లి విగ్రహం సంప్రదాయపు స్త్రీ మూర్తిగా, సబ్బండవర్గాల ఆకాంక్షల స్ఫూర్తిగా ఉంటుంది. ఇప్పటివరకు ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని వాస్తవ ప్రజానీక సంస్కృతికి భిన్నంగా, రాచరికపు హావభావాలతో ధనిక స్త్రీగా చిత్రీకరించారు. ఈ కారణంగా చాలామంది ప్రజలమన్ననలు పొందలేకపోయింది" అని ఆయన పేర్కొన్నారు.

### తెలంగాణ తల్లి విగ్రహం ప్రత్యేకతలివే:

బంగారు అంచుతో కూడిన ఆకుపచ్చ రంగు చీర ధరించి ఉంది
మెడలో గుండ్లు , యెనల దండ, కంటె.. చెవులకు కమ్మలు.. కాళ్లకు మట్టెలు, పట్టగొలుసులు
ఎడమ చేతిలో వరి, మక్క, జొన్న, సజ్జ కంకులు పట్టుకొని పల్లె వాకిట నిలిచిన తల్లిలా తెలంగాణ తల్లి రూపం
ఉద్యమ ఆకాంక్షలను చాటేలా రూపొందించిన గద్దె
గద్దెకు అడుగుభాగాన ఉద్యమ పిడికిళ్లు, మధ్యలో సబ్బండ వర్గాల చేతులు ఆ గద్దెను ఎత్తిపట్టుకున్నట్టు తీర్చిదిద్దారు.

# నిర్మాత దిల్ రాజుకి కీలక బాధ్యతలు అప్పగించిన తెలంగాణ సర్కార్..

సినీ నిర్మాత దిల్ రాజుకు తెలంగాణ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. ఆయనను తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా నియమిస్తూ సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. దిల్ రాజు ఈ పదవిలో రెండేళ్ల పాటు కొనసాగుతారు. దిల్ రాజు అసలు పేరు వీ వెంకటరమణారెడ్డి. ఆయన స్వస్థలం నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం నర్సింగ్ పల్లి గ్రామం. మాపల్లె చారిటబుల్ ట్రస్టు ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందూరు తిరుమల పేరుతో గ్రామంలో వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని నిర్మించారు. చిన జీయరు స్వామికి శిష్యుడిగా ఉన్నారు. 1990లో 'పెళ్లి పందిరి' సినిమాలో డిస్ట్రిబ్యూటర్ గా కెరీర్ ప్రారంభించిన ఆయన ప్రస్తుతం ఇండస్ట్రీలో అగ్ర నిర్మాతగా కొనసాగుతున్నారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై సినిమాలను నిర్మిస్తున్నారు. 2003లో దిల్ సినిమాకు తొలిసారి నిర్మాతగా వ్యవహరించారు. ఆ చిత్రం విజయం సాధించడంతో ఆయన పేరు దిల్ రాజుగా మారింది. ప్రస్తుతం ప్రముఖ డైరెక్టర్ శంకర్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్ సినిమాని నిర్మిస్తున్నాడు. ఈ సినిమాకోసం దాదాపుగా రూ.300 కోట్లు బడ్జెట్ ఖర్చు చేస్తున్నారు. ఈ సినిమాలో రామ్ చరణ్ కి జోడీగా కీయార అద్వానీ నటిస్తుండగా ప్రముఖ డైరెక్టర్, విలన్ ఎస్. జె సూర్య, సునీల్, శ్రీకాంత్, తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ మ్యూజిక్ అందిస్తున్నాడు. జనవరి 10న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కాబోతోంది.

# తెలంగాణలోని మహబూబ్ నగర్ జిల్లాలో భూప్రకంపనలు

- మొదటి పేజి తరువాయి

వచ్చాయి. భూమి కంపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

ఇటీవల ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో భూమి కంపించిన విషయం తెలిసిందే. జనాలు ఇళ్ల నుంచి బయటకు పరుగు తీశారు. అప్పుడు ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.03గా నమోదైంది. భూకంప కేంద్రం నుంచి 225 కిలోమీటర్ల పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది.

# గతేడాది మాకు గడ్డు కాలం

- మొదటి పేజి తరువాయి

రసమయి బాల కిషన్ రూపొందించిన 'నమ్మి నానబోస్తె' షార్ట్ ఫిల్మ్ ను ఆయన వీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సంవత్సర కాలంలో ఏం జరిగిందో కండ్లకు కట్టినట్టు చూపించారని అన్నారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని విధంగా ఓడిపోయాం.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలతో ప్రజలు ఓట్లు వేసి గెలిపించారు. ఎమ్మెల్సీ కవితను ఐదు నెలలు జైల్లో పెట్టారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఒక్క సీటూ రాలేదు. పది మంది ఎమ్మెల్యేలు పార్టీ మారారు. పార్టీ స్థాపించిన పాతికేళ్లలో ఇంతటి దయనీయ స్థితి ఎప్పుడూ రాలేదు'అని కేటీఆర్ అన్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్ కు కాంగ్రెస్ కు మధ్య 1.8% ఓట్ల తేడా మాత్రమే ఉందని అన్నారు. బీఆర్ఎస్ పోరాడే తత్వాన్ని కోల్పోలేదని చెప్పారు. అధికారం మాత్రమే కోల్పోయిందని, అసెంబ్లీలో ప్రజల సమస్యలను లేవనెత్తుతామని చెప్పారు.

బీఆర్ఎస్ ప్రజల్లో అభిమానం తగ్గలేదని అన్నారు. ఈ మధ్యే సర్వే రిపోర్టులు వచ్చాయని అన్నారు. కాంగ్రెస్ పై ఏడాదిలోనే వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. గాంధీభవన్ బోసిపోయిందని, తెలంగాణ భవన్ కళకళలాడుతోందన్నారు.

# సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పూర్తి

- మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు
- పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి తో కలిసి పనుల పరిశీలన



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ : సంక్రాంతి నాటికి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణం పూర్తవుతుందని ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి శనివారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి ఆదేశాలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో మార్కెట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మార్కెట్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులపై పూర్తి దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, అంబటి సుబ్బారావు తదితరులు ఉన్నారు.

# కందుల ఆధ్వర్యంలో రిక్షా కార్మికులకు యూనిఫామ్ ల పంపిణీ



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 : విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు,32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో శనివారం ఉదయం 150 మంది రిక్షా కార్మికులకు యూనిఫామ్ లు అందజేశారు.అల్లిపురం కందుల నాగరాజు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదగా ఈ యూని ఫామ్ లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కందుల నాగరాజు నిర్విరామంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా నేడు రిక్షా కార్మికులకు యూని ఫామ్ లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వార్డులోనే కాకుండా ఈ నియోజకవర్గంలో కూడా ఆయన సేవలు అందజేస్తున్నారని కొనియాడారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజలకు నేడు మంచి పాలన అందుతుందని అన్నారు. ఈ ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని చెప్పారు. జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో తాము ప్రజల్లోకి వెళ్తూ వారి సమస్యల సాధన కోసం కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.కందుల నాగరాజు మాట్లాడుతూ రిక్షా కార్మికులు తమ రక్తాన్ని చెమట రూపంలో చిందించి తమ కుటుంబాలను నెట్టుకొస్తున్నారని అన్నారు. వీరిని అన్ని విధాలుగా ప్రభుత్వమే ఆదుకోవలిసిన అవసరం ఉందన్నారు. వీరు పడే కష్టానికి త్వరగా వీరికి వృద్ధాప్యం వచ్చేస్తుందని
ఏభై ఏళ్ళు దాటిన ప్రతి రిక్షా కార్మికుడికి ప్రభుత్వం పింఛన్ సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే గత నాలుగు దశాబ్దాల నుంచి కె.ఎన్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్విరామంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.
ఒక ప్రజా ప్రతినిధిగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా తాను ఎంతోమందికి సహాయం చేస్తున్నట్లు వెల్లడించారు. రాజకీయ, కుల మతాలకు అతీతంగా తాను చేపడుతున్న సేవా కార్యక్రమాలకు ప్రజల నుంచి కూడా విశేష స్పందన వస్తుందని అన్నారు.
మచ్చ రాజు, సీపీఐ బుజ్జి, కుమారి,కందుల రాజేశేఖర్,
కె.అప్పారావు,ఎల్లపు ఆధిబాబు, రాజశేఖర్,శ్రీదేవి,భారతి, కోదండమ్మ, సునీత, జానకి,విజయ, కందుల కేదార్ నాథ్,కందుల బద్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి

- ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చకపోతే అసెంబ్లీ ముట్టడికి సిద్ధం.



సి కె న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ .
తెలంగాణ రాష్ట్రంలో ఆటో డ్రైవర్స్ జేఏసీ పిలుపుమేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో స్వచ్ఛందంగా ఆటోల బంద్ కార్యక్రమమును
నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉచిత బస్ ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లు ఆర్థికంగా మానసికంగా నష్టపోతున్నామని కుటుంబం పూట గడవని పరిస్థితులు ఏర్పడ్డాయని బతుకు బండిని నడపలేక మా ఆటో కార్మికులు ఆత్మహత్య చేసుకోవటమైనది . వారి కుటుంబం ఎంతగానో నష్టపోయినది. ఆటో డ్రైవర్లు అద్దె ఇంట్లో ఉండడం అద్దెలు కట్టలేక పిల్లల స్కూల్ ఫీజు కట్టలేక పోతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం అయినా ఇచ్చిన హామీ లో సంవత్సరం ఉన్నది 12 వేల రూపాయలు ఇవ్వలేదని కార్మికుల సమస్యలను పరిష్కరించలేదు ఇప్పుడేనా పరిష్కారం చెప్పకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆటో జేఏసి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని డిమాండ్ చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో మేము కూడా ఒక భాగమే అని ఈరోజు ఆటోలు తిరగకపోవడంతో ప్రయాణికులు సకాలంలో విధులకు వెళ్లలేక ఇబ్బంది పడ్డారని ఆర్టీసీ బస్సులు ఓవర్ లోడ్ తో చాలా లేటుగా వెళ్ళటం జరుగుతున్నాయని అన్నారు. ప్రయాణికులు ఇబ్బందులను మాకు ఎంతగానో బాధ కలిగించిన మా బతుకు బండిని ఈ ప్రభుత్వ అనాలోచితం వలన భారమైనది వాపోయారు. ఈ బందు ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని కోరుకుంటున్నామని ఆటో కార్మికులు తెలిపారు.

# తొలి ఏడాదిలోనే అపూర్వ విజయాలు సాధించిన, కాంగ్రెస్ పార్టీ




డిసెంబర్ 08 ( సీ కే న్యూస్) చేగుంట :6 గ్యారంటీలో అమలు చేసి మరింత చేరువైన ప్రజా ప్రభుత్వం.
తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి మరియు మంత్రులకు ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక శుభాభినందనలు.
దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.
అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ ఏనుముల రేవంత్ రెడ్డి గారికి, మంత్రులకు మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక శు భాభినందనలు తెలుపుతున్నామని తెలియజేశారు. ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాదితో అపూర్వ విజయాలను సాధించిందని తెలియజేశారు. 25 లక్షల మంది రైతులకు 21000 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. నిరుద్యోగుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాదిలోనే 55143 ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించి దేశంలోని ఒక సంవత్సరంలో అత్యధిక ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రంగా చరిత్ర సృష్టించి నిరుద్యోగుల ఆశయాలు నెరవేర్చిందని తెలియజేశారు. రాష్ట్రంలో పది లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నది తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేస్తూ ఐదు లక్షల ఉన్న ఆరోగ్యశ్రీని 10 లక్షల కు పెంచిందని అలాగే సీఎంఆర్ఎఫ్ ఫండ్ ద్వారా తొలి ఏడాది 839 కోట్లు ఇచ్చిన ఘనత తెలంగాణ ప్రజా ప్రభుత్వం దక్కుతుందని తెలిపారు. అలాగే ప్రతి పేద కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్లను ఇస్తుందని తెలియజేశారు. రాష్ట్రంలోని మహిళలందరూ యాడాదికాలంగా బస్సులో ఉచిత ప్రయాణం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో ఉన్నటువంటి 39వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలను, మోడల్ స్కూల్ లకు ఉచిత విద్యుత్తును అందిస్తున్న ఘనత ఈ ప్రజా ప్రభుత్వానికి దక్కుతుందని తెలియజేశారు.ఈ విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమ, విద్య, వైద్య అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజలకు మేలు చేసే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ఉంటే ఒకవైపు బిఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ మీరు ఒకసారి ఆలోచన చేయండి గతంలో రాష్ట్రంలో 10 సంవత్సరాలు పరిపాలించిన బిఆర్ఎస్ పార్టీ మిగులు రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల రూపాయల అప్పుల పాలు చేసి తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణగా ఏర్పడుతుందని బూటకపు మాటలు మాట్లాడిందని అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రానికి నిధులు ఇవ్వకుండా తెలంగాణపై కక్షపూరితంగా వ్యవహరిస్తుందని తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి నాయకులు ఈ ప్రభుత్వం పైన చేస్తున్న విమర్శలను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వారికి తగిన గుణపాఠం చెప్పి ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించి మరింత ప్రయోజనం పొందాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో అక్బర్ పేట భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, ఖాజీపూర్ తాజా మాజీ సర్పంచ్ పెరిక మధు, మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల యూత్ అధ్యక్షులు అబ్బుల లోకేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా మీడియా కమ్యూనికేషన్ కో కన్వీనర్ షేర్ పల్లి తరుణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తమ నరేష్, బాల్తే వెంకటేశం,కూతురి చందు, ఎల్లన్న సురేందర్ రెడ్డి, ఏనగంటి చంద్రం, కడవెరుగు నగేష్, గుర్రాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునికి మహిళా కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)డిసెంబర్ 7:చౌటుప్పల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన రాచకొండ భార్గవ్ ను మండల మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఢిల్లీ చంద్రకళ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ చెన్నగొని అంజయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, బద్దం కొండల్ రెడ్డి పెద్దగోని రమేష్ గౌడ్, ఎండి హన్ను బాయ్, బొంగు జంగయ్య గౌడ్,కొమ్ము సుధ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, రఫీ బాయ్, కొంతం బుచ్చిరెడ్డి, వీరమల్ల సత్తయ్య గౌడ్, ఆనంద్ గౌడ్, సంతోష్ లింగస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్నదానం



సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 7. అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించిన బత్తిని నాగేష్ కుటుంబ సభ్యులు.
గురు స్వామి మురళి ఆధ్వర్యంలో.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బత్తిని నాగేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో
అయ్యప్పస్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గురు స్వాములు మాట్లాడుతూ ప్రతి యేటా దాతలు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అన్నదానం చేసిన గురుస్వామి నాగేష్ ను అయ్యప్ప స్వాములు అభినందించారు ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు ఎల్లంకి మురళి చారి రాములు జంగయ్య జగన్ భాస్కర్ వెంకటాచారి బ్రహ్మాచారి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

# శ్మశాన వాటిక కాపర్లకు టీ-షర్టుల పంపిణీ

- యువ సేవ ఫౌండేషన్ చొరవ



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 : అత్యవసర వేళ అందర్నీ ఆదుకుంటున్న యువ సేవ ఫౌండేషన్. జ్ఞానాపురంలోని శ్మశాన వాటిక కాపర్లకు టీ-షర్టులు పంపిణీ చేసింది. జీవీఎంసీ శానిటరీ ఇన్స్ పెక్టర్ జి. ప్రసన్న సహకారంతో ఫౌండేషన్ వ్యవస్థాపకులు పీలా హరి ప్రసాద్ చేతుల మీదుగా 20మంది కాపర్లకు శుక్రవారం వీటిని పంపిణీ చేశారు. కైలాసభూమిలో ఏక రూపు దుస్తులతో అంతా ఒకేలా కనిపించాలని కాపర్లు చేసిన విజ్ఞప్తికి స్పందించి తామలా చేశామని హరి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అవయవ దానంపై అందరిలోనూ చైతన్యం రావాలని, విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేద్దామని ఆయన పిలుపునిచ్చారు.

# ధర్మాజీగూడెం గ్రామంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 7:చౌటుప్పల్ మండలం ధర్మోజి గూడెం గ్రామానికి చెందిన సామిడి బుచ్చిరెడ్డి కి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును శనివారం లబ్ధిదారుని కుటుంబానికి యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాచకొండ భార్గవ్ చేతుల మీదుగా గ్రామ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా రాచకొండ భార్గవ్ మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేద ప్రజలకు వరం లాంటిదని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీహరి, మాజీ సర్పంచ్ బద్రి లింగయ్య, మాజీ ఉపసర్పంచ్ కొంతం బుచ్చిరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, గ్రామ శాఖ కోశాధికారి బద్రి పోచయ్య, ఊదరి లింగయ్య, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు దాసరి గణేష్, యువజన కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజీ సతీష్, జంగం శేఖర్, ఐతరాజు శ్రీకాంత్, దాసరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# 10 నుంచి బిహెచ్ పి వి విశ్రాంత ఉద్యోగుల క్రికెట్ టోర్నమెంట్




- హార్ట్ ఫుల్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో నిర్వహణ
- గోడపత్రిక ఆవిష్కరించిన జబర్దస్త్ రమేష్, గంట్ల

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 : బిహెచ్ పి వి ఉద్యోగులు, విశ్రాంతి ఉద్యోగులు,వారి కుటుంబ సభ్యులు, అక్కడ క్వార్టర్స్ లో నివాసం ఉంటున్నవారి కోసం ప్రత్యేకము గా మెగా క్రికెట్ టోర్నమెంట్ ను నిర్వహించనున్నట్లు హార్ట్ ఫుల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు రాము, రవిశంకర్ లు తెలిపారు. శనివారం ఇక్కడ బీవీకే కళాశాల వెనుక ఒక ప్రైవేటు కార్యాలయంలోఈ క్రికెట్ టోర్నమెంట్ కు సంబంధించిన గోడపత్రికను జబర్దస్త్ నటుడు ప్రముఖ డాన్సర్ చదలవాడ రమేష్ బాబు, సింహాచలం దేవస్థానం మాజీ ధర్మ కర్త, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు చేతులు మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు, శ్రీను బాబు లు మాట్లాడుతూ బీహెచ్ పి వి ఉద్యోగస్తులు అలాగే మాజీ ఉద్యోగుల కోసం వారి పిల్లల కోసం మూడు రోజులు పాటు మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఇటువంటి క్రీడా పోటీలు వల్ల వారిలో ఐక్యత మరింత పెరుగుతుందని, అలాగే అందరూ కలుసుకోవడానికి ఒక వేదిక ఏర్పాటు చేసినట్లు అవుతుందన్నారు. క్రీడా పోటీలు నిర్వహిస్తున్న అసోసియేషన్ కార్యవర్గాన్నివీరు అభినందించారు. ఈ తరహా టోర్నీలు వల్ల. క్రీడా స్ఫూర్తి పెరుగుతుందని. అలాగే ఆరోగ్యం మరింతగా మెరుగుపడుతుందన్నారు. ఈ పోటీలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. బీహెచ్ పి వి,
బి హె ఈ ఎల్ మైదానంలో ఈనెల 10 నుంచి 12 వరకు మూడు రోజులు పాటు మ్యాచులు జరగనున్నట్లు నిర్వాహకులు వివరించారు. విజేతలకు అతిథులు చేతుల మీదగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది అన్నారు. కార్యక్రమంలో టోర్నీ నిర్వాహకులు నాని బాబు. పసుపులేటి శ్రీనివాసు ఆనంద్ సుబేదారు. కృష్ణారెడ్డి కృపానంద తదితరులు అంతా పాల్గొన్నారు.

# వంట కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించాలి:ఏఐటీయూసీ.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 07,పాఠశాలలో వంట చేస్తున్న కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్స్ తక్షణం చెల్లించాలి అని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షురాలు సత్తెన్నపల్లి విజయ లక్ష్మి ప్రభుత్వాన్ని కోరినారు శనివారం కొత్తగూడెం శేషగిరి భవన్ లో జరిగిన ఉమ్మడి కొత్తగూడెం మండల మిడ్డే మిల్ వర్కర్స్ యూనియన్ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నెల జీతం 3 వేలు తో పొద్దున్న వచ్చి సాయంత్రం వరకు విద్యార్థులకు వంట చేసి వడ్డిస్తున్న కార్మికులకు ప్రభుత్వం జీతాలు ఇవ్వక పోవటం వలన కుటుంబ పోషణ లో ఇబ్బందులు పాలు పడుతున్నారు అని విజయ లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీ లో భాగంగా నెల గౌరవ వేతనం 10 వేలు ఇస్తాం అన్న అమీ అమలు చెయ్యాలి అని అన్నారు , రానున్న అసంబ్లీ సందర్బాగం చలో అసంబ్లీ పెట్టి వంట కార్మికుల ఆకలి కేక లు సీఎం కు వివరిస్తాం అని అన్నారు . ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు ప్రభావతి , మంగ . లక్ష్మి , నర్సమ్మ . రమ తదితరులు పాల్గొన్నారు ,

# విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం విద్యారంగంలో నూతన వరవడి

- తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లల చదువులు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి
- మెగా పేరెంట్-టీచర్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్




సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి (రవికుమార్ ) డిసెంబర్ 07: విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నూతన వరవడి తీసుకువస్తుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ తెలిపారు. శనివారం ఉదయం మాధవధార జీవీఎంసీ హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం లో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ రోజు జిల్లాలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి అనూహ్యంగా పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు రావడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ సమావేశం ద్వారా పాఠశాలలు, తల్లిదండ్రుల మధ్య బంధాన్ని బలోపేతం చేయడానికి అవకాశం ఉందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి విద్యనభ్యసించుట ద్వారా ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. ఇకపై తరచూ పేరెంట్స్ అండ్ టీచర్స్ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ఈ సమావేశం ద్వారా పాఠశాలల్లో తల్లిదండ్రుల యొక్క సూచనలను తీసుకోవడంతో పాటు, పిల్లల చదువు,ప్రవర్తన, క్రమశిక్షణ ,అభ్యాసన సామర్థ్యాలు, తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందన్నారు. స్కూలు బాగుపడాలి, పిల్లల చదువు గురించి తెలుసుకోవాలనే ఆలోచనతో తల్లిదండ్రులు ఉండడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు, ఏ రంగంలో ఇష్టంతో రాణిస్తున్నాడనే విషయాన్ని టీచర్స్, తల్లిదండ్రులు చర్చించడం జరుగుతుందన్నారు. తమ పిల్లలు ఏ సబ్జెక్టులో ప్రతిభ కనబరుస్తున్నారు, ఏసబ్జెక్టులో వెనుకబడి ఉంది అనే విషయాన్ని కూడా టీచర్స్ ద్వారా తల్లిదండ్రులు తెలుసుకోవచ్చన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో కోచింగ్ తీసుకునే విద్యార్థులతో పోటీపడి ఇంజనీరింగ్, మెడికల్ సీట్లతో పాటు ఇతర ఉన్నత విద్యలు అభ్యసించేందుకు కావలసిన ఆత్మస్థైర్యంతో పాటు అందుకు తగ్గ ప్రణాళికలు ఇక్కడ నుంచే మొదలు కావాలన్నారు. విద్యార్థులకు చెడు అలవాట్ల వల్ల కలిగే అనర్థాలు గురించి వివరించాలన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించే సమయంలో ఇంటిలో చదువుకునేందుకు కావలసిన వాతావరణన్ని కల్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు ఇంటి వద్ద నుంచి వచ్చిన తర్వాత పాఠశాలలో చదువుతున్నారా, ప్రోగ్రెస్ ఏ విధంగా ఉంది అనే విషయాలపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలని కలెక్టర్ తెలిపారు. సమాజంలో జీవితంలో ఏది మంచి, ఏది చెడు అనే విషయాలను విద్యార్థులకు తల్లిదండ్రులే నేర్పించాలని వారే విద్యార్థులకు మొదటి గురువులని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు ఎంతో మంచి జరుగుతుందన్నారు. విద్యార్థులకు ప్రతిరోజు న్యూట్రిషన్ తో కూడిన భోజనం అందించడం జరుగుతుందని, విద్యార్థులు మధ్యాహ్న భోజనం స్కూలులో తీసుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. భోజనాన్ని వృధా చేయరాదని విద్యార్థులకు సూచించారు. విద్యార్థుల ఉత్తీర్ణతతో పాటు ప్రతి సబ్జెక్టులో ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలన్నారు. కష్టపడి చదువుట ద్వారా ఏదైనా సాధించగలం అనే ఆత్మస్థైర్యాన్ని పిల్లలలో నింపాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో ఎమ్ ఎల్ సి దువ్వారపు రామారావు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పి.జగదీశ్వరరావు, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 29 వార్డ్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీ భరత్, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

- వార్డ్ లో పెండిగ్ పనులను త్వరితగతిన పూర్తిచేస్తామని హామీ
- నియోజకవర్గం లో త్వరలో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు
- ప్రజాపాలన మొదలయ్యిందని చెప్పడానికి నిదర్శనం ఈ అభివృద్ధి పనులు అని తెలిపిన ఎమ్మెల్యే



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 : 29 వార్డ్ లో శ్రీ రంగాపురం నందు 49.90 లక్షలతో సామాజిక భవనం పునః నిర్మాణం కొరకు, వేంకటేశ్వర నగర్ లో 49.95 లక్షలతో సామాజిక భవనం పునః నిర్మాణం కొరకు, ఊటగెడ్డ నందు 16 .00 లక్షలతో కొత్త ఫుట్ బ్రిడ్జి నిర్మాణం నిమిత్తం కొరకు ఎంపీ భరత్, స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. వార్డ్ లో పెడింగ్ పనులు వుండకూడదని, అభివృద్ధి దృష్ట్యా మరిన్ని శంకుస్థాపనలు చేస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. నియోజకవర్గం లో తాను వార్డ్ పర్యటనలో తన దృష్టికి వచ్చిన పనులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సంక్షేమం, అబివృద్ధి పరుగులు తీస్తుందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, మాజీ కార్పొరేటర్, కూటమి వార్డ్ అధ్యక్షులు, కూటమి శ్రేణులు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పడానికి అనువైన గిరిజన పంట పొలాలను గుర్తించాలి.

తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్ సెక్రెటరీ డి.ఎస్ లోకేష్ కుమార్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 07,
పీ.ఎం కుసుమ్ పథకాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలను భాగస్వామ్యం చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సోలార్ విద్యుత్ యూనిట్లను నెలకొల్పడానికి అనువైన గిరిజన పంట పొలాలను గుర్తించాలని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ సెక్రెటరీ డి.ఎస్ లోకేష్ కుమార్ అన్నారు.

శనివారం హైదరాబాద్ నుండి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ సెక్రెటరీ శరత్ తో కలిసి తెలంగాణ రాష్ట్రంలోని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా గ్రూపులకు సోలార్ విద్యుత్ యూనిట్లను అనువైన ప్రదేశాలలో సబ్ స్టేషన్లు దగ్గరగా ఉన్న గిరిజన భూములలో మెగావాటి విద్యుత్ ప్లాంటుకు ఏర్పాటుకు స్థలాలను గుర్తించాలని అన్నారు. మెగా వాట్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి మహిళలకు 90% బ్యాంకు రుణం లభిస్తుందని, 10 శాతం లబ్ధిదారుల వాటా ఉంటుందని, మెగా వాట్ ప్లాంట్ నుంచి ఏడాదికి సగటున 15 లక్షల యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, సంవత్సరానికి 45 లక్షల రూపాయలు ఆదాయం వస్తుందని, ప్లాంట్ నిర్వహణ బ్యాంకు రుణం వడ్డీలు కలిపి సుమారు 20 లక్షలు ఖర్చులు పోను మరో 25 లక్షలు మిగులుతాయని ఆయన అన్నారు. ఈ మెగా విద్యుత్ ప్లాంట్ల వలన పర్యావరణ పరి రక్షణతో పాటు గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం గిరిజన రైతుల పంట పొలాలకు సరిపడా విద్యుత్ అందించి రెండు పంటలు పండించడానికి దోహద పడవచ్చని అందుకు సంబంధిత ప్రాజెక్ట్ అధికారులు మీ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు పట్టాలు అందించిన గిరిజన రైతుల కుటుంబాలలోని మహిళా సభ్యులు స్వయం సహాయక బృందాల లో గనక ఉంటే కనీసం నాలుగు ఎకరాల పొలం ఉంటే తప్పనిసరిగా మెగా సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. మహిళా సభ్యులకు సొంత పొలాలు ఉండాలని ఫారెస్ట్ వివాదాలు ఉన్న పొలాల జోలికి వెళ్లొద్దని, అవసరమైతే సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కు అనువైన భూమిని లీజుకు అయిన తీసుకొని ఏర్పాటు చేయాలని అన్నారు. సౌర విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు వలన ఆ గ్రామాలలోని నిరుద్యోగులైన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని అన్నారు. మారుమూల గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించడానికి ఈ మెగా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు ఎంతో ప్రాముఖ్యమని దీని వలన ఫారెస్ట్ వారి ఎటువంటి అడ్డంకులు ఉండవని అన్నారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజన గ్రామాలలో పోడు భూములకు సంబంధించి కనీసం 1000 ఎకరాలైన సేకరించి మెగా సౌర విద్యుత్ ప్లాంట్ నిర్మాణం చేపట్టి గిరిజన రైతులకు గిరిజన గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడానికి వెసులుబాటు కలుగుతుందని అన్నారు.

అనంతరం పిఓ బి. రాహుల్ మాట్లాడుతూ ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఐదు ఎకరాలు ఇచ్చిన గిరిజన రైతులను వైల్డ్ లైఫ్ ఉన్న దగ్గర భూములను అలాగే ఎస్ హెచ్ జి గ్రూపులో ఉన్న మహిళలను గుర్తిస్తామని, నీటి సౌకర్యం సరిగా లేక పంటలు పండని భూములు, బీడు భూములు గుర్తించి వారంలో నివేదికలు సమర్పిస్తామని ఆయన సెక్రెటరీ కి తెలిపారు.

ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఏపీవో పవర్ ఏఈ మునీర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ ప్రీమియర్ హై స్కూల్ ప్రభుత్వ క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ కార్యక్రమం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్




సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 : జీవీఎంసీ ప్రీమియర్ హై స్కూల్ చెంగళరావు పేట, ప్రభుత్వ క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ శనివారం ఘనంగా జరిగినది. ప్రభుత్వ క్వీన్ మేరీ బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వంశీ కృష్ణ యాదవ్ విశాఖ దక్షిణ శాసనసభ్యులు మరియు స్థానిక కార్పొరేటర్ సాదిక్ హాజరై విద్యార్థినులకు మరియు తల్లిదండ్రులకు తగు సూచనలిచ్చారు.ప్రధానంగా పిల్లల దగ్గర మన కుటుంబ మరియు సమస్యల విషయములు ప్రస్తావించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు.ఎమ్మెల్యే పాఠశాలకు కావలసిన సహాయ సహకారములు అందిస్తామని, ఏమైనా సమస్యలున్నా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థినులను అభినందించారు. పాఠశాల యాజమాన్యం హాజరైన తల్లిదండ్రులకు భోజన సదుపాయం కల్పించడమైనది. ముఖ్యంగా పేరెంట్స్ కమిటీ, తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది సహకారంతో ఈనాటి సమావేశం ఘనంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమం ఇంచార్జి ప్రిన్సిపాల్ వర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సి.ఐ జి.డి.బాబు వారు సిబ్బంది, పిల్లల తల్లిదండ్రులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.జీవీఎంసీ ప్రీమియర్ హై స్కూల్ లో జరిగిన కార్యక్రమానికి ఎస్.ఎం.సి చైర్మన్ ఎం.సంధ్య, ఎస్.ఎం.సి వైస్ చైర్మన్ ముఖ్యాతిథులుగా పాల్గొని హాజరైన విద్యార్థినులకు మరియు తల్లిదండ్రులకు తగు సూచనలిచ్చారు. ఎ.గుప్తా, హెడ్ ??మాస్టర్ బుచ్చిబాబు ఉపాధ్యాయులు మరియు సచివాలయ సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేడిపిఎం ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పెరెంట్, టీచర్స్ మీట్ లో పాల్గొన్న వెలగపూడి,విఎన్ఆర్డిఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 : కేడిపిఎం ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పెరెంట్, టీచర్స్ మీట్ తూర్పు ఎంఎల్ఏ వెలగపూడి రామకృష్ణ బాబు తో కలిసి విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ శనివారం పాల్గొన్నారు. కార్యక్రమంలో విఎంఆర్డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూవ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేసి ఉన్నతంగా తీర్చిదిద వ్యక్తులు ఇద్దరినీ, వారిలో మొదటిది జన్మనిచ్చిన తల్లిదండ్రులైతే రెండవది విద్యాబుద్ధులు ఇచ్చిన ఉపాధ్యాయులు అని పేర్కొన్నారు. రెండు చేతులు కలిస్తేనే శబ్దం వస్తుందని, అదే విధంగా ఒక వ్యక్తి పరిపూర్ణ వ్యక్తిత్వంతో ఉన్నతంగా ఎదగాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. నిజంగా చెప్పాలంటే ఒక వ్యక్తికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రెండు కళ్ళ లాంటివారని, సమాజ భాగస్వామ్యంతోనే ఏరంగమైనా అభివృద్ధి చెందుతుంది అన్నది నిజమని అన్నారు. దీనిని బలంగా విశ్వసిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ను నిర్వహిస్తోందని అన్నారు.విద్యార్థుల ప్రగతి అభివృద్ధిని ఈసమావేశాల ద్వారా నేరుగా తల్లిదండ్రులకు తెలిపే అవకాశం ఉందని, విద్యార్థుల ప్రగతికి ఉపయుక్తంగా నిలిచే సూచనలను సైతం తల్లిదండ్రులు అందించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ పేరెంట్, టీచర్ మీటింగ్ లో తల్లిదండ్రులను కూడా భాగం చేయడం స్వయంగా పాల్గొనడం వలన తమ చిన్నారుల విద్యాపరంగా సామాజికంగా ఏ స్థాయిలో ఉన్నారు అనేది తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలని ఉన్నత ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి యువ నాయకుడు నారా లోకేష్ పాఠశాల స్థాయి నుంచి విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా పనిచేస్తున్నారని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థి వ్యక్తిగత అభ్యున్నతి తో పాటు పాఠశాల అభివృద్ధి కూడా ఎంతో ఉపయోగంగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ లక్ష్మి, టిడిపి నాయకులు పోతన్న రెడ్డి, కాళ్ళ శంకర్, తెడ్డు రాజు, ప్రధాన ఉపాధ్యాయురాలు సుమతీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో పాల్గొన్న విల్లూరి భాస్కర్ రావు మరియు బొత్స రామ్ రెడ్డి



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 : విశాఖ దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు పరిధిలో ఉన్న మూడు స్మార్ట్ జీవీఎంసీ ఎలిమెంటరీ స్కూళ్లలోని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపుమేరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం కార్యక్రమం అంబరాన్ని అంటే సంబరాలతో అంగరంగ వైభవంగా 35వ వార్డులో వేలంపేట మరియు మార్కెట్ వార్డ్ గణేశ్వర పాఠశాల ఈ మూడు స్కూళ్లలోని కూడా నిర్వహించడం జరిగినది కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మన 35 వ వార్డు కార్పొరేటర్ వెల్లూరి భాస్కరరావు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ మరియు 35వ వార్డు టిడిపి వార్డు ప్రెసిడెంట్ బొత్స రామిరెడ్డి మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు మాట్లాడుతూ ప్రైవేటు కళాశాలలను తలదన్నే విధంగా ఈ రోజు ఉత్తమమైన విద్యని అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు విద్య కోసం విద్యార్థుల కోసం విద్య వేత్తలు కోసం విద్యావేత్తలు అయిన తర్వాత వారందరికీ కూడా ఉపాధి కల్పించేందుకు ఐటి సాఫ్ట్వేర్ రంగాన్ని అభివృద్ధి చేయాలని నిర్విరాముగా కృషి చేస్తున్న అపర కృషివలుడు స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణ ప్రదాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు అని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఐటీ సాఫ్ట్వేర్ రంగానికి బ్రాండ్ అంబాసిడర్ హైటెక్ సిటీ అని అటువంటి హైటెక్స్ సిటీ నిర్మాణం చేసింది నారా చంద్రబాబు నాయుడు అని మరొకసారి మనందరం గుర్తు చేసుకోవాలని వారు మాట్లాడటం జరిగినది అలాగే ఈ రోజు విశాఖపట్నంలో కూడా ఐటి సాఫ్ట్వేర్ వరల్డ్ ట్రేడ్ సెంటర్ విశాఖపట్నం రావడానికి కృషి చేసిన నారా చంద్రబాబునాయుడు విద్యాశాఖ మంత్రి అయినా నారా లోకేష్ కృషిని మనందరం కూడా ప్రశంసించాలని వారు చేసిన కృషికి తగ్గట్టుగా పిల్లలందరూ బాగా చదువుకోవాలని మాట్లాడడం జరిగినది.

## ప్రజా సమస్యలపై ప్రస్తావిస్తా.

- ఎమ్మెల్యే కూనంనేని.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 07, ఈ నెల తొమ్మిది నుంచి జరబబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రస్తావిస్తానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రూ 2 లక్షల లోపు రైతు రుణమాఫీ పై స్పష్టత ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరతానని, అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జారీ, సన్నబియ్యం పథకం ప్రస్తావిస్తానని, అదేవిధంగా ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రస్తావిస్తానని తెలిపారు. ఇతర ప్రధాన అంశాలను వాయిదా తీర్మానం ప్రవేశపెట్టు ప్రశ్నించనున్నట్లు తెలిపారు.

# విద్యార్థులు డ్రగ్స్ కు బానిసలు కావొద్దు. ఎమ్మెల్యే పంచకర్ల

సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 : పెందుర్తి ప్రభుత్వ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని ఇవి తమ జీవితాలను నాశనం చేస్తాయని సూచించారు. డ్రగ్స్ మహమ్మారినీ తరిమి కొట్టాలంటూ ఓ బ్రోచర్ని పెందుర్తి పోలీసులు సహకారంతో ఆవిష్కరించారు.



# 66వ వార్డులో రూ.2 కోట్లతో వివిధ అభివృద్ధి పనులుకు ఎమ్మెల్యే పల్లా శంకుస్థాపన



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07:** కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళుగా భావించి పాలన సాగిస్తుందని గాజువాక శాసనసభ్యుడు రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ అన్నారు. 66వ వార్డులో రెండు కోట్ల రూపాయల జీవీఎంసీ నిధులతో శనివారం ఆయన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. సుమారు 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న పాత గాజువాక కుంకుమ ఆలయం ఎదురుగా కైలాస నగర్ లో రిటర్నింగ్ వాళ్లతో పాటు మరో ఐదు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పళ్ళ శ్రీను శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి నిధులను సమకూర్చి పెద్ద సంఖ్యలో యువతకు ఉపాధి కల్పించే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. దానిలో భాగంగానే విశాఖలో మూడు రోజుల పర్యటనలో భాగంగా చంద్రబాబు నాయుడు పలు ఐటి పరిశ్రమలకు శంకుస్థాపన చేశారన్ని అన్నారు. విశాఖను కచ్చితంగా టెక్నాలజీ హబ్ గా తీర్చిదిద్దుతారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా ప్రధాన రోడ్లు అన్ని నిర్మించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి వార్డు కార్పొరేటర్ ఇమ్రాన్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో ముద్దాయి కి 10 సం.,లు కఠిన కారాగార శిక్ష మరియు రూ.1,00,000/- జరిమానా



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 :**అనకాపల్లి జిల్లా, రోలుగుంట మండలం, బెన్న భూపాలపట్నం గ్రామం పడమర దిశలో పాకముందు ఖాళీ స్థలంలో బియ్యాల సత్తిబాబు తండ్రి - అప్పలరాజు అనేవ్యక్తి ఏజెన్సీ ప్రాంతం నుండి రెండు గోనె సంచులు ద్వారా గంజాయిని మైదాన ప్రాంతానికి అమ్మకం నిమిత్తం తరలించారు. ఒక్కొక్క గోనె సంచులో 10ప్యాకెట్లు మొత్తం 20 ప్యాకెట్లు. ఒక్కొక్కపాకెట్లో 2కెజీలు చొప్పున మొత్తం 40కేజీలు గంజాయి కలదు. రాబడిన సమాచా రం మేరకు రోలుగుంట ఎస్సై మరియు సిబ్బంది దాడి చేసి గంజాయిని స్వాధీనం
చేసుకుని రోలుగుంట పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 25 /2015 ఎన్ డి పి ఎస్ ఆక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి ముద్దాయిని అరెస్ట్ చేయడం జరిగింది. ఎ రోలుగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులో నిందితుడు బియ్యాల సత్తిబాబు పై తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్., తెలి పారు. ఈ కేసును గౌరవనీయులైన జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో విచారణ జరపడం అయినది. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత విశాఖపట్నం ఎం.ఎస్.జె కోర్టు కంఫస్ట్ అడిషనల్ డిస్టిక్ట్ సెషన్స్ జడ్జి కోర్టు న్యాయ మూర్తి ఎం.వెంకటరమణ ముద్దాయి అయిన బియ్యాల సత్తిబాబుకు 10 సం.,లు కఠినకారాగారశిక్ష మరియురూ. 1,00,000/- జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారని, జరిమానా రూ.1,00,000/- కట్టనిఎడల మరో 6 నెలలు సాధారణ జైలు శిక్ష విధించను న్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసులో పి.పి గ్రేడ్ వన్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్రవు వారి వాదనలు సమర్థిస్తూ గౌరవకోర్టు ఈ తీర్పును వెల్లడించడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపీఎస్., దర్యాప్తు అధికారి అప్పటి ఎస్సైలను బి కృష్ణా రావు, సిహెచ్ హరికృష్ణ మరియు వాదనలు వినిపించిన పి.పి గ్రేడ్ వన్ జి.ఎస్.ఎన్.వి.ప్రసాద్వని, రోలుగుంట పోలీస్ సిబ్బందిని మరియు కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బందికి, సాక్షులను సకాలంలో కోర్టులో హాజ రుపరిచి, నిందుతుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికా రులను అభినందించారు.

## క్వీన్ మేరీ హై స్కూల్ లో ఆడిటోరియం షెడ్ ను ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 :** వన్ టౌన్ పాత పోస్ట్ఆఫీస్ సమీపంలో ఉన్న క్వీన్ మేరీ గర్ల్స్ హై స్కూల్ లో వేదాంత లిమిటెడ్ - వి.జీ.సి.బి పోర్ట్ వారి ఆర్థిక సహాయంతో ఆఫ్రో ఆర్గనైజేషన్ వారి ద్వారా నిర్మించిన ఆడిటోరియం షెడ్ ను నేడు విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ చేతుల మీద ప్రారంభోత్సవం జరిగింది. నేటి ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మరియు తల్లి తండ్రుల, ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం కి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ వేదాంత వారు స్కూల్ కి మరియు కమ్యూనిటీ కి అనేక విధములైన ఆర్థిక సహాయం అందించుచు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయుచున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి 39 వ వార్డు కార్పొరేటర్ మహమ్మద్ సాదిక్, వేదాంత లిమిటెడ్- వి.జి. సి.బి పోర్టు , సీ.యస్.ఆర్ హెడ్ %ఽ% పి. ఆర్ జె ఎస్ శ్రీలక్ష్మి, కంపెనీ సెక్రటరీ సాయిఫ్ ఖాన్, ఆఫ్రో ప్రాజెక్టు మేనేజర్ కే.విజయభాస్కర్, ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ వై.అశోక్ కుమార్ . స్థానిక నాయకులు, పాఠశాల ఇన్చార్జ ప్రధానోపాధ్యాయులు వర్మ, పాఠశాల యొక్క ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించింది- సిపిఐ



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 7.**
రానున్న స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీ పోటీ చేస్తుంది - పోలెపాక యాదయ్య వలిగొండ మండలంలోని నర్సాపురం గ్రామ శాఖ సమావేశం శాఖ కార్యదర్శి నార్కట్పల్లి మచ్చగిరి గారి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ మండల కార్యదర్శి పోలెపాక యాదయ్య హాజరై మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 సంవత్సరాల వసంతోత్సవాలను మండల కేంద్రంలో గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని అన్నారు భారతదేశంలో బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా సోషలిస్టు,కమ్యూనిస్టు భావాలను వ్యాప్తి చేసి ప్రజల్ని చైతన్యపరచి భారతదేశానికి స్వతంత్రం కొరకు పోరాటాలు నిర్వహించారని అన్నారు అదేవిధంగా తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు చేసిన త్యాగాలు ఎంతో గొప్ప వని అన్నారు తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు మొట్టమొదటిగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అంగీకారం తెలియజేసినదని అన్నారు. పార్టీ బలోపేతానికి సభ్యులందరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మహమ్మద్ నయీమ్, శాఖ సభ్యులు వడ్డేపల్లి లక్ష్మమ్మ, కూరెళ్ళ దేవేందర్, యాదయ్య, చందు, తదితరులు పాల్గొన్నారు

## సీఎం రేవంత్ రెడ్డి గారిని కలిసిన యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్.




**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 7.**యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచినటువంటి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడ్డాక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వం చేపట్టినటువంటి సంక్షేమ పథకాలు కార్యక్రమాలు పది నెలల కాలంలోనే పదేళ్ల తెలంగాణ వెనుకబాటును రూపుమాపిన ప్రజా ప్రభుత్వ ప్రజా పాలన సారథి మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మూడోసారి గెలిచినటువంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది.. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ లీగల్ సెల్ స్టేట్ కోఆర్డినేటర్ గూడూరు నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి గారి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాల కరపత్రాన్ని ఆవిష్కరించారు.. అదేవిధంగా ప్రజాపాలన భువనగిరి నియోజకవర్గంలో ఏడాది పూర్తయిన సందర్భంగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్ భువనగిరి గడ్డపై 40 ఏళ్ల చరిత్ర తీరగా రాసిన భువనగిరి గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కి అభినందనలు తెలియజేశారు.. అదేవిధంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మరియు స్టేట్ ప్రెసిడెంట్ డెలిగేట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేయడం జరిగింది..

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ నాయకులు పల్చం సతీష్ గౌడ్ యువజన కాంగ్రెస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి పడమటి గణేష్ రెడ్డి, మండల నాయకులు యాస నవీన్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## బిజెపి దొంగ విధానాల తోనే మణిపూర్ లో మళ్లీ హింస

- మణిపూర్ లో ఆదివాసీలకు రక్షణ కల్పించకపోతే బిజెపి పతనం ఖాయం.
- మాజీ ఎంపీ మీడియం బాబురావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్)డిసెంబర్ 07,**
భద్రాచలం పట్నంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం గౌరీ నాగేశ్వరావు అధ్యక్షతన జరిగిన. ఈ సమావేశంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎంపీ మీడియంలో మాట్లాడుతూ ఇంఫాల్ : బీజేపీ పాలనలో మణిపూర్ జాతి ఘర్షణలతో రావణకాష్టంలా రగులుతోంది. అక్కడి పరిస్థితి నానాటికీ దిగజారుతోంది. అస్సాంను ఆనుకుని వున్న సరిహద్దు జిల్లా జిరిబామ్‌లోని హమార్ గ్రామం పై సాయుధ మూకలు దాడి చేసి ఓ 31 ఏళ్ల కుకీ మహిళపై- కాల్పులు జరిపి, ఆ తర్వాత సజీవ దహనం చేసిన కిరాతకులను కఠినంగా శిక్షించాలి, దాడులను వెంటనే హరికట్టాలని బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకి హెచ్చరిక చేయడం జరుగుతుంది, ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. కుకీలు నివసించే ఈ గ్రామం పై కొందరు సాయుధ దుండగులు గురువారం రాత్రి 9 గంటల సమయంలో దాడి చేసి బీభత్సం సృష్టించారు. గంట సేపు విచ్చలవిడిగా కాల్పులు జరిపారు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆ రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిచి అక్కడ ప్రజలను కాపాడే విధంగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు, పలు ఇండ్లను తగలబెట్టారు. భయ భ్రాంతులైన స్థానికులు ప్రాణాలు అరచేత పెట్టుకుని సమీపంలోని అడవుల్లోకి పరుగులు తీశారు అని అన్నారు. స్థానిక హెర్మోన్ ద్యూ ఇంగ్లీష్ జూనియర్ హైస్కూలులో టీచర్‌గా పనిచేస్తున్న జో సాంగ్కిమ్ ను సాయుధులు తుపాకీతో కాల్చివేశారని, అనంతరం సజీవ దహనం చేశారని ఇట్లాంటి బిజెపికి తగిన బుద్ధి చెప్పాలని లౌకిక చిక్తులందరూ ఏకమవాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు, ఇండిజినస్ ట్రైబల్ లీడర్స్ ఫోరమ్ (ఐటిఎల్ఎఫ్) తెలిపింది. కాల్పుల్లో జో సాంగ్కిమ్ తొడకు గాయమైందని, ఆమెను సజీవంగా ఇంటిలో వేసి తగలబెట్టారని ఆమె భర్త ఎన్‌గర్థన్‌సాంగ్ ఆవేదనతో చెప్పారు. దాడి, విధ్వంసం జరిగిన మాట నిజమేనని , అయితే ఎవరూ చనిపోయినట్టు సమాచారం లేదని, అయినా దీనిపై దర్యాప్తు జరుపుతామని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. సజీవ దహనానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో రోజంతా వైరల్ అయింది. కాలిబూడిదైన మహిళ మృతదేహాన్ని పట్టుకుని కొందరు మహిళలు ప్రదర్శన చేస్తున్న దృశ్యాలు ఆ వీడియోలో స్పష్టంగా కనిపిస్తున్నాయి. మహిళ మృతి చెందిందా అనేది నిర్ధారించేందుకు ఫోరెన్సిక్ నిపుణుల బృందాన్ని గ్రామానికి పంపినట్లు అధికారులు తెలిపారు.
ఆ మహిళను సజీవ దహనం చేయడానికి ముందే నాలుగు నుంచి ఎనిమిదేండ్ల వయసున్న తమ ముగ్గురు పిల్లలను, తల్లి దండ్రులు అక్కడి నుంచి తప్పించుకున్నారు. శుక్రవారం సొంత ఇంటిలో కాలిపోయి వున్న ఆమె మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఐటిఎల్ఎఫ్ తెలిపింది. ఈ దాడిలో 17 ఇళ్లు, మూడు దుకాణాలకు దుండుగులు నిప్పుపెట్టారని పేర్కొంది.. 'కాలిపోయిన అవశేషాలను' కొందరు మహిళలు మోస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. 2023 మే నుంచి మణిపూర్‌లో కొనసాగుతున్న జాతుల వైరంలో ఇప్పటివరకూ 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 60 వేల మందికిపైగా నిరాశ్రయులయ్యారు. ఇప్పటికీ ప్రధాని ఆ రాష్ట్రాన్ని సందర్శించనేలేదు. అల్లర్లను నివారించకుండా ఆజ్యం పోస్తున్న సిఎం బీరేన్‌సింగ్‌ను మార్చే ప్రయత్నం కూడా చేయలేదు., వెంటనే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సంఘం జిల్లా కార్యదర్శి కారం పుల్లయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు సున్నం గంగ, మడివి రమేష్, పాయం నరసింహారావు, సోయం జోగారావు, కుంజా శ్రీను, దుబ్బ గోవర్ధన్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.




## ఆధ్యాత్మిక అమోఘం...

- సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం......!
- వేకువ జాము నుండే సుబ్రహ్మణ్యేశ్వరుడి ఆలయంలో మహిళా భక్తుల కోలాహలం....
- భక్తులకు సేవలందించిన "మాగంటి" కుటుంబం....
- శివనామ స్మరణంతో మార్మోగిన ఆలయ పరిసర ప్రాంతం..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 07,**ఆధ్యాత్మిక అమోఘం అనిపించేలా శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వరుడి కళ్యాణ మహోత్సవం కన్నుల పండగల కమనీయంగా సాగింది. శనివారం భద్రాచలం పట్టణంలోని సాయిబాబా గుడి ఎదురుగా కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం శతభి నక్షత్రం కన్య లగ్న ముందు శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించగా వందలాదిమంది భక్తులు స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక చింత తో భక్తిశ్రద్ధలతో కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు. ఉదయం 5 గంటలకే మేలుకొలుపు సేవ అనంతరం స్వామివారికి భక్తుల సమక్షంలో రుద్రాభిషేకం నిర్వహించిన అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులందరికీ అష్టోత్తర నామార్చన పూజలు ఆలయ అర్చకులు నిర్వహించి నాగదేవతల వద్ద ప్రత్యేక పూజలు జరిపించారు. మధ్యాహ్నం నుండే కళ్యాణ మహోత్సవ ఏర్పాట్లను ప్రారంభించి స్వామివారిని ఊరేగింపుగా కళ్యాణ వేదిక వద్దకు తీసుకువచ్చి సాయంత్రం 5:30 నిమిషాలకు బ్రాహ్మణ సంప్రదాయ బద్దంగా మంత్రనామ జపాలతో సుబ్రహ్మణ్యేశ్వర షష్టి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు భైరవ బొట్ల వెంకటరత్నం ఆచార్యులు జరిపించారు. నాలుగు పడగల ఈశ్వర రూపంలో కొలువై ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర కళ్యాణ మహోత్సవం అంటే ఈ ప్రాంత భక్తులకు అత్యంత ప్రీతికరమైన ఉత్సవంగా భావిస్తారు. ఈ తరుణంలో గతం కంటే సంవత్సరం సంవత్సరానికి కల్యాణ మహోత్సవాన్ని తిలకించే భక్తుల సంఖ్య నానాటికి పెరుగుకుంటూ వస్తుంది. పెరుగుతున్న భక్తుల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు కావలసిన సౌకర్యాలను కల్పిస్తున్నారు.

**భక్తులకు సేవలందించిన మాగంటి కుటుంబం...!**
శ్రీ వల్లి దేవ సేన సుబ్రహ్మణ్యేశ్వర ఆలయాన్ని పునర్మించిన నాటి నుండి ప్రతి సంవత్సరం జరిగే సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపించడం మాగంటి కుటుంబానికి ఆనవాయితీగా వస్తున్న విషయం తెలిసిందే. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ కళ్యాణ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లను మాగంటి సూర్యం కుటుంబ సభ్యులే ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో ఈ సంవత్సరం కూడా మాగంటి సూర్యం కుమారులైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్ దంపతులు మాగంటి రమేష్ బాబు దంపతులు ఉదయం నుండి ఆలయం వద్దకు చేరుకునే భక్తులకి కావలసిన అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులందరికీ స్వామివారి తీర్థప్రసాదాలు అందే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కళ్యాణ మహోత్సవం తిలకించేందుకు భద్రాచలం పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వందలాది మంది భక్తులు ఆలయ వద్దకు చేరుకోగా వచ్చిన ప్రతి భక్తుడికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేపట్టారు. మాగంటి సూర్యం మనవడైన మాగంటి సాయి సూర్య సైతం ఉదయం నుండే ఆలయ పరిస ప్రాంతాలలో భక్తులకు కావలసిన ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. కళ్యాణ మహోత్సవాన్ని దృష్టిలో పెట్టుకుని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ పరిసర ప్రాంతాలలో వాహనాలు రాకుండా ట్రాఫిక్ పోలీసు వాళ్ళు ఆంక్షలు విధించారు.

# సేవ రత్న అవార్డు అందుకున్న శంకరమ్మ.

● సేవా రత్న అవార్డు బాధ్యతను పెంచింది ..శంకరమ్మ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 07:**అంతర్జాతీయ సామజిక వేత్తల దినోత్సవ వేడుకలను 7వ తేదీ శనివారం జాతీయ ప్రతిభా పురస్కారాల వేడుక విజయవాడ గాంధీనగర్ లో గల హోటల్ ఐలాపురం ప్రక్కన గల ఐలాపురం కన్వెన్షన్ సెంటర్ 1 వ ఫ్లోర్ నందు అద్దంకి రాజా పాన్ ఇండియన్ సోషియో కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పురస్కార గ్రహీతలకు అవార్డులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాప్ నర్స్ గా విధులు నిర్వహిస్తు సామాజిక కార్యక్రమాలు పాల్గొంటున్న బడికల శంకరమ్మ సేవా రత్న అవార్డు అందుకున్నారు ప్రస్తుతం వారు రామవరం యుపిహెచ్సిలో విధులు నిర్వహిస్తున్నారు .భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్ బాద్ గ్రామంలో ఉండే శేంకరమ్మ సేవా రత్న అవార్డు విజయవాడలో అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శంకరమ్మ మాట్లాడుతూ సేవ రత్న అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇది నా బాధ్యతను మరింతగా పెంచిందని ఇంకా సామాజిక కార్యక్రమాలలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని శంకరమ్మ తెలియజేసినరు. ఈ కార్యక్రమంలోముఖ్య అతిథులు సభాధ్యక్షులు ఎం బాలగంగాధర్ తిలక్ ,పూర్వ కార్యదర్శి మీడియా అకాడమీ .జ్యోతి ప్రజ్వలన వెన్నం శ్రావణి. ఎండి శ్రావణి మీడియా, ప్రత్యేక ఆహ్వానితులు చప్పడి రాజశేఖర్ .కోఆర్డినేటర్ ఎన్ఆర్ఐ టిడిపి సెల్ టిడిపి సెంట్రల్ ఆఫీస్ ,డి సెరిల్ రీచ్ .డైరెక్టర్ యూత్ ఎంపవర్మెంట్ విజయవాడ , సుశీల్ కుమార్. ప్రముఖ సామాజికవేత్త వ్యవస్థాపకు లు సంరక్ష సొసైటీ. సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు క్రీడల్లో రాణించాలి.

● రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల.

● సీ ఎం కప్ పోటీలను ప్రారంభించిన కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 07,**

గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తూ, చదువుతున్న విద్యార్థులు క్రీడల్లో రాణించి, జాతీయ, అంతర్జాతీయంగా పేరొందాలని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1 సంవత్సరం పాలన పూర్తి అయిన సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా విజయోత్సవాలు నిర్వహిస్తున్నది. దానిలో భాగంగా శనివారం పాల్వంచ మండలం పరిధిలోని కిన్నెరసాని మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో సీఎం కప్ క్రీడా పోటీలను మండలంలోని పంచాయతీ స్థాయి పోటీలను రెండు రోజుల పాటు నిర్వహిస్తున్నది. శనివారం క్రీడా పోటీలను రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు జండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడాకారులు గ్రామస్థాయి నుండి దేశస్థాయి లో ఆడటానికి నైపుణ్యం పొందాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి, వారికి తగు శిక్షణ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, వారికి అంతర్జాతీయంగా గుర్తింపు పొందేలా చర్యలు తీసుకుంటున్నారని కొత్వాల అన్నారు.

వాలీబాల్ పోటీ ప్రారంభించిన కొత్వాల ఈ సందర్భంగా కొత్వాల వాలీబాల్ ని కొట్టి పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని, వారికి అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎన్ పరంధామరెడ్డి, తహసీల్దార్ జి వివేక్, ఎంపీడీవో బి. నారాయణ, ఎంఈఓ శ్రీరామ్మూర్తి, ఏ పీ ఓ రంగా, ఏపిఎం రాంబాబు, మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల, పట్టణ అధ్యక్షులు మెలిగే మహేష్, పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు, బండి నాగరాజు, ఉండేటి శాంతి వర్ధన్, పాకలపాటి రోశయ్యచౌదరీ, తదితరులు పాల్గొన్నారు.

## టి ఆర్ ఎస్ ( డి) ప్రజా సంకల్ప పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ

● రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),డిసెంబర్ 07,**ప్రజా సంకల్ప పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నియోజకవర్గం చర్ల మండలంలో ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజల ఆశలకు ఆశయాలకు , ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన తెలంగాణ నిరుద్యోగ సమస్యతో, పేదరికంతో, ఆదాయ అసమానతు లతో, లోటు బడ్జెట్ తో , పరిశ్రమలు రాక, పెట్టుబడులు రాక తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. పేదలకు ఇల్లు లేవు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి లేదు, రైతులకు నాణ్యమైన వ్యవసాయ విత్తనాలు , రసాయనిక, క్రిమిసంహారక మందులు లేవు. దళారీ వ్యవస్థ పెరిగిపోయింది. మార్కెట్ వ్యవస్థ క్షీణించి పోయింది. రైతు బంధు లేదు, రైతు రుణమాఫీ లేదు, రైతు ఆసరా లేదు, అన్ని వర్గాలు తెలంగాణ వచ్చిన తర్వాత వెనకబడి పోయినాయి. తెలంగాణ సబ్బండ వర్గాల ప్రజల బాధలు తెలుసుకోవడానికి జనవరి 17 నుండి పాదయాత్రను ప్రారంభిస్తున్నట్లు టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు నరాల సత్యనారాయణ ప్రకటించారు.

## బస్సు షెల్టర్ ను ప్రారంభించిన జీఎం. ఎం. షాలేం రాజు.

● ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ వారి బృందాన్ని అభినందించిన జిఎం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 07,**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్.ఓ.సి కిష్టారం ఓసి లలో పనిచేయుచున్న కార్మికులు రామవరం చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నుండి నుండి డైలీ అప్ అండ్ డౌన్ రోడ్డు మార్గం ద్వారా బస్సులలో ప్రయాణం చేస్తున్నారు. వారి అవసర నిమిత్తము అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు రెస్ట్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్నారని అలాగే ఎండాకాలంలో కానీ వర్షాకాలంలో కానీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండే విధంగా నిర్మించిన బస్సు షెల్టర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ రామవరం చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో నివాసం ఉంటూ రోడ్డు మార్గం ద్వారా బస్సుల యందు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికుల నిమిత్తం ఈ బస్సు షెల్టర్ ను నిర్మించడం జరిగిందన్నారు. అలాగే ఈ యొక్క నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసిన ఎజిఎం (సివిల్) సిహెచ్. రామకృష్ణ వారి బృందాన్ని అభినందించారు. ఉద్యోగులు డైలీ అప్ అండ్ డౌన్ చేస్తున్నప్పుడు వర్షాకాలం ఎండాకాలంల లో వారు బస్ వచ్చేవరకు అలాగే చుట్టుపక్కల నివసిస్తున్న ప్రజలు మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి వెళ్లేటప్పుడు వాహనాలను ఎక్కే వరకు ఉండుటకు ఎటువంటి షెల్టర్ లేనందున ఉద్యోగస్తులు, చుట్టు పక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పాత్రికేయ మిత్రుల ద్వారా తెలిసిన వెంటనే జిఎం సివిల్ అధికారులను శ్రీ ఇంక్లైన్ నందు బస్సు షెల్టర్ నిర్మించుటకు అనువైన స్థలమును గుర్తించి బస్సు షెల్టర్ ను నిర్మించవల సిందిగా ఆదేశించడం జరిగిందని అందుకు అనుగుణంగా సివిల్ అధికారులు శ్రీ ఇంక్లైన్ మాతా శిశు ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న ఈ స్థలము నందు గుర్తించి త్వరితగతిన షెడ్ నిర్మాణమును పూర్తి చేయడం జరిగిందని అన్నారు.అలాగే సింగరేణి నందు కొత్తగూడెం ఏరియా అత్యధికంగా బొగ్గు ఉత్పత్తి చేస్తుందన్నారు. ఉద్యోగులందరూ జీరో యాక్సిడెంట్ తో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి, రవాణా చేసి మనకు నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ ప్రతినిధి గౌస్, ఎస్ ఓ టు జి ఎం జీవి కోటిరెడ్డి, ఎజిఎం (సివిల్) సిహెచ్ రామకృష్ణ, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, అధికారులు ఎన్.యోహాన్, ఎం. వెంకటేశ్వరరావు, టి.సత్యనారాయణ, బి.మాధవ్, కరిముల్లా, ఎం. మురళి, వి.శ్రీనివాసరావు, కే.శేషశ్రీ, అచ్యుతరామయ్య ఇతర అధికారులు, సిబ్బంది, కాంట్రాక్ట్ కార్మికులు, మాతా శిశు ఆసుపత్రి లోని సిబ్బంది పాల్గొన్నారు.

## "ఇందిరా మహిళా శక్తి" సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.

చర్ల మండలం, మహిళా సమాఖ్య సంఘాలకు 2 కోట్ల ఋణాలు అందజేత.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 07,**

"జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి సమన్వయంతో ప్రజా ప్రభుత్వం, ప్రజాపాలన విజయోత్సవాల లో భాగంగా భద్రాచలం నియోజకవర్గము, చర్ల మండలంలోని స్వయం సహాయక సంఘాలకు స్వయం ఉపాధి, వారి సామాజిక ఎదుగుదల ఆర్థికంగా నిలబడాలనే ఆత్మ సంకల్పం తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా విజయోత్సవాల లో భాగంగా జరుగుతున్న "ఇందిరా మహిళా శక్తి" సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై...ఆయా మహిళా సంఘాల సభ్యులకు సుమారు 2 కోట్ల రూపాయల నిధులను, మహిళా మండల సమాఖ్య వారి నేతృత్వంలో లబ్ధిదారులకు అందజేసిన నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు .ఈ కార్యక్రమంలో సంబంధిత మండల అధికారులు స్థానిక మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, మహిళా నాయకులు , మండల సమాఖ్య సభ్యులు, పార్టీ సోషల్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా. దయానంద్ విజయకుమార్.



**తల్లాడ డిసెంబర్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామస్తులు ఎస్ న్యూస్ విలేఖరి ఇసినేపల్లి శ్రీనివాసరావు సంధ్య కుమార్తె శ్రావ్య వెడ్స్ కార్తీక్ రిసెప్షన్ కార్యక్రమం అన్నారు గూడెం గ్రామంలో అంకమ్మ తల్లి దేవాలయం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గారు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి పెళ్లిరోజు శు భాకాంక్షలు తెలియజేయడమైనది. కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ గారు, కొమ్మినేని వెంకటేశ్వరరావు కేవీ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కటికి కిరణ్ కుమార్, రాయల రాము, కొమ్మినేని వెంకటేశ్వరరావు , గోవింద్ శ్రీను, మారెళ్ళ మల్లికార్జునరావు, తాళ్ల జోసెఫ్, పొన్నం కృష్ణయ్య, ట్రాక్టర్ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## విశాలాంధ్ర పుస్తక మహోత్సవం సాహిత్య సభ




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 07 :** విశాలాంధ్ర పుస్తక ప్రదర్శన ప్రాంగణంలో అభ్యుదయ రచయితల సంఘం నిర్వహణలో బాల సాహిత్యంపై సాహిత్యసభ జరిగింది . అరసం కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షత వహించారు. డా.డి.వి సూర్యారావు బాల సాహిత్యం పుట్టుపూర్వోత్తరాలనువివరించి కొన్నికథలు ,గేయాలు ఉదహరించి వర్తమానంలో బాల సాహిత్యం ఎలా ఉండాలో అనేక అంశాలను పేర్కొన్నారు.మాతృ భాషలో పిల్లల పాటలు కథలు విజ్ఞానాన్ని వినోదాన్ని కలిగిస్తాయని పిల్లల్లో మానవీయ విలువలను రేకెత్తించాలా బాల సాహిత్యం రావాలని అన్నారు హనుమంతరావు బాల సాహిత్యపై స్నేహ బంధం.చక్రవర్తి ఏనుగుల అనే కథ సంపుటాలలో ప్రముఖ ఉద్యమ కారిణి రచయిత కత్తి పద్మ విశ్లషణాత్మకంగా ప్రసంగించారు ఈ సభలో ఫణిశయన సూరి. అడపా రామకృష్ణ.చిన స్యనారాయణ మొదలయన రచయతలు పాల్గునారు.

## పారదర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులు చేయాలి.

● డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామసభలో ఎంపిక చేయాలి.

● ప్రజలకు తెలియకుండా, ప్రచారం లేకుండా, గ్రామసభ నిర్వహించడం అప్రజా స్వామీకం.

● అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి

● లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలి.

● సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 07,**పార దర్శకతతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపులు చేయాలనీ, డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను గ్రామ సభలో ఎంపిక చేయాలనీ,అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలనీ,లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం నివారించాలనీ సిపిఎం పట్టణ కమిటీ డిమాండ్ చేసింది. ప్రజలకు తెలియకుండా, ప్రచారం లేకుండా అధికారులు హడావిడిగా గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల ఎంపిక చేపట్టడం అప్రజా స్వామీక చర్య అని సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యే పేరుతో, అధికార పార్టీ నాయకుల పేరుతో కేటాయింపులు చేయడం సరైనది కాదని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల ను రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రచారం లేకుండా హడావిడిగా కొద్దిమంది ఎంపిక చేసిన వారితో గ్రామసభ జరపటం తో అధికార పార్టీ నాయకుల తో పాటు అధికారులు సైతం లబ్ధిదారుల ఎంపికలో చేతివాటం చూపించారని ప్రచారం జరుగుతోందని అటువంటి వాటికి తావు లేకుండా చిత్తశుద్ధితో, పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు లబ్ధిదారుల కేటాయింపు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## MRPS MSP,మండల సమావేశం

**తల్లాడ డిసెంబర్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**

సుప్రీం కోర్టు తీర్పు అన్నతరం తెలంగాణ ముఖ్యమంత్రి రేవత్ రెడ్డి గారు అసెంబ్లీసాక్షిగా రిజర్వేషన్ పై ఇచ్చిన్ హామీ నెరవేర్చాలని %వీ౯ూా మీ౯ూా% జాతీయ నాయకులు,ఖమ్మం ఉమ్మడి జిల్లా ఇన్చార్జి ఎపురి వెంకటేశ్వరరావు మాదిగ డిమాండ్ చేశారు

.శనివారం తల్లాడ మండల %వీ౯ూా మీ౯ూా% అనుబంధ సంఘాల ప్రథమ మండల సమావేశానికి %వీ౯ూా% మండల అధ్యక్షులు నాగేశ్వర రావు మాదిగ అధ్యక్షత వహించగా తల్లాడా అంబేద్కర్ భవనములో ఈసమావేశం జరిగింది ..

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపురి వెంకటేశ్వరరావు మాదిగ, %మీ౯ూా% జిల్లా అధ్యక్షుడు తూరుగంటి అంజయ్య మాదిగ లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగిస్తూ %వీ౯ూా% 3 దశాబ్దాల సుదీర్ఘ పోరాట లక్ష్యం ఎస్సీ %ూాదీజణ% వర్గీకరణ లక్ష్యం అని ఈ సమస్యకు అన్ని రాజకీయ పార్టీలు సమాజంలోని అన్ని కులాలు వర్గాలు ముక్త కంఠంతో మద్దతు ఇవ్వగా ఆగస్టు 1 న దేశం అత్యున్నత న్యాయస్థానం ఎస్సీ లను %ూాదీజణ% లుగా వర్గించుకొనే అధికారం రాష్ట్రాలకు ఇచ్చినా ఒకే ఒక్క కులం అడ్డుకోవడం అంబేద్కర్ స్ఫూర్తికి, సిద్ధంతానికి బద్ధ విరోధం అని, అంబేద్కర్ వాదులం అని చెప్పుకొనే మాలల్లో కొంత మంది స్వార్థ పరులు తమ వ్యక్తిగత అవకాశాల కోసం మాల జాతిని తప్పుదోవ పట్టిస్తున్నారని ఈ విషయాన్ని సామాన్య మాలలు గుర్తించి స్వార్థ పరుల కుయుక్తులను తిప్పికొట్టి మాదిగ మాల ల ఐకత్యకు కలిసి రావాలని పిలుపు ఇచ్చారు..ఈ సమావేశంలో %వీ౯ూా% మండల ఇంచార్జి దారెల్లి వెంకటేశ్వర్లు..మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు మాదిగ,ఉపాధ్యక్షులు సురేష్ మాదిగ,ప్రచార కార్యదర్శి ఇస్నెపల్లి సురేందర్,మిట్టపల్లి గ్రామ అధ్యక్షుల మోదుగు బలరాం ,, ఉద్దగిరి రవి..పాల్గొన్నారు...




## సీఎం కప్ గేమ్స్ ప్రారంభించిన

● ఎంపీడీవో బాణాల శ్రీనివాస్

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కలిగిస్తాయని ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ అన్నారు. బిల్లా నాయక్ తండ గ్రామపంచాయతీ పరిధిలో సీఎం కప్ గేమ్స్ ను ఎంపీడీవో బాణాల శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ

గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని, సీఎం కప్ లో స్టేట్ స్థాయి వరకు వెళ్లి మఠంపల్లి మండలానికి మంచి పేరు తేవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్ఎం రాము పంచాయతీ కార్యదర్శి వై ప్రవీణ్ కుమార్ పిడి ఎం నరేష్ గ్రామ పెద్దలు బానోతు రాముడు , భోజ్యా ఇతర ఉపాధ్యాయులు విద్యార్థి విద్యార్థులు పాల్గొన్నారు

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

- నవోదయ రెసిడెన్ స్కూల్ కు స్థల సేకరణ
- తాసిల్దార్ అద్దంకి నరేష్




**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 7,** పినపాక మండలం పినపాక రెవిన్యూ గ్రామం గోపాలరావుపేట శివారులోని సర్వే నెంబర్ 128. విస్తీర్ణం 126 .07 గుంటల భూమిని నవోదయ రెసిడెన్షియల్ స్కూలు కొరకు కేటాయించనైనదని తాసిల్దార్ అద్దంకి నరేష్ శనివారం తెలిపారు. 128 సర్వేనెంబర్లో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాయంత్రం ఏర్పాటు చేసినామని తాసిల్దార్ తెలిపారు. ఇటువంటి భూమిని ఎవరైనా ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, సర్వేర్ నరేష్ రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు తలల పాము (శిఖండి) ని ఫారెస్ట్ సిబ్బందికి అప్పగింత



**తల్లాడ డిసెంబర్7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడలోని ముస్లిం బజార్ లో రెండు తలల పాము (శిఖండి), సంచరిస్తుంది. ఈ పాము , స్థానికులు తల్లాడ మాజీ వీడిసి చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి కంటపడింది. దీంతో శ్రీనివాసరెడ్డి స్థానికుల సహకారంతో శిఖండిని పట్టుకొని అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో వెంటనే అటవీ శాఖ తల్లాడ రేంజ్ అధికారి ఉమా ఆదేశాల మేరకు బీట్ ఆఫీసర్ డి సైదులు వచ్చి శిఖండిని బస్తాలో భద్రపరిచి తీసుకెళ్లారు. రెండు తలల సెకండ్ ని అడవిలో వదిలివేయనున్నట్లు రేంజర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానికులు నన్నేసా, జానీ, రాము తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తల్లాడ మాజీ వీడీసీచైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టులు,...



**తల్లాడ డిసెంబర్ 7 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎస్ న్యూస్ సీఈఓ ఇశ్నపల్లి శ్రీనివాసరావు, సంధ్య దంపతులు కుమార్తె శ్రావ్యశ్రీ వివాహం కార్తీక్ తో వైరా కళ్యాణ మండపం నందు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. శనివారం వారి వివాహ రిసెప్షన్ వేడుక అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ దేవాలయం నందు ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుక కార్యక్రమానికి తల్లాడ వి డి సి మాజీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, తల్లాడ జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, ఎండి బహుదూర్, దాసరి శ్రీనివాసరావు, షేక్ రోబో హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట పలువురు నాయకులు, స్థానికులు ఉన్నారు.

## ఉత్సాహంగా కొనసాగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలు

- క్రీడలను ప్రారంభించిన తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో రామకృష్ణ



**సికే న్యూస్ పినపాక నియోజకవర్గం, డిసెంబర్ 7,** గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకే ప్రభుత్వం సీఎం కప్ పోటీలను ప్రారంభించిందని పినపాక తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, అన్నారు. శనివారం ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారి నాగయ్యతో కలిసి మండలంలో జానంపేట, ఈ బయ్యారం, ఎల్జిరెడ్డిపల్లి ఆశ్రమ పాఠశాల , పలుచోట్ల క్రీడలను ప్రారంభించారు. కొద్దిసేపు అధికారులు క్రీడలు ఆడి విద్యార్థులను అలరించారు. అనంతరం తాసిల్దార్ నరేష్ మాట్లాడుతూ...గ్రామస్థాయిలో ప్రతిభచాటిన క్రీడాకారులను ఈ నెల 10, 11, 12 తేదీల్లో మండలస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనున్నారన్నారు. జిల్లాస్థాయి లో నిర్వహించనున్న పోటీలకు మండల స్థాయిలో ప్రతిభచాటే క్రీడాకారులను జిల్లాస్థాయికి ఎంపిక చేస్తారన్నారు. జిల్లాస్థాయిలో 20 క్రీడాంశాల్లో పోటీలను నిర్వహించి అక్కడ ప్రతిభ చాటే క్రీడాకారులను రాష్ట్రస్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపిక చేయనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# ఆత్మీయులు కోలపూడి యోహాన్ కు ఘన సన్మానం



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07:** హుజూర్నగర్ పట్టణం తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు ఆత్మీయులు కోల్లపూడి యోహాన్ కు ఆ కాలనీ అంబేద్కర్ యువజన సంఘం తరఫున శాలువాతో ఘన సన్మానం చేశారు తిలక్నగర్ అంబేద్కర్ సంఘ యువకులు మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం అంబేద్కర్ గారి జయంతి కార్యక్రమాలు వర్ధంతి కార్యక్రమాలు ఎంతో ఘనంగా అందరినీ ఏకపరచి ఎటువంటి సందాలు లేకుండా ఎటువంటి దందాలు లేకుండా స్వచ్ఛందంగా తన సొంత ఖర్చుతోనే ప్రతి సంవత్సరం ఆ మహనీయుడు కార్యక్రమాలు చేస్తున్నందున ఐదు సంవత్సరాల క్రితం అంబేద్కర్ గారి విగ్రహాన్ని అతి తక్కువ కాలంలోనే ఏర్పాటు చేయటానికి అందరి సహాయ సహకారాలతో ముందుండి నిజాయితీగా ఏర్పాటు చేసినటువంటి యోహాన్ కు అందరూ కృతజ్ఞతలు తెలిపి అభినందించారు.

ఈ కార్యక్రమంలో పెద్దలు కోల్లపూడి డేవిడ్. లచ్చుమల్ల నాగేశ్వరరావు. కోలపుడి కాంతయ్య. మామిడి కోటేశ్వరరావు. మామిడి ఇజ్రాయిల్. తిలక్నగర్ అంబేద్కర్ సంఘ యువకులు లచ్చు మల్ల హరీష్. నూక తోటి ప్రమోద్. కోల్లపూడి ఇసాక్. కోలపూడి సతీష్. గోలి రాజ్. కోల్లపూడి కమలాకర్. లచ్చుమల్ల సైదులు. మామిడి సామెల్. కుడితొట్టి నిఖిల్. కోల్లపూడి విక్రమ్. కుడితెట్టి హరీష్. పాల్గొన్నారు యోహాన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు...



**తల్లాడ డిసెంబర్ 07, సీకే న్యూస్ప్రతినిధి విజయ్ .....** తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన ఎస్ న్యూస్ సీఈఓ ఇశ్నపల్లి శ్రీనివాసరావు సంధ్య దంపతులు కుమార్తె శ్రావ్యశ్రీ వివాహం కార్తీక్ తో వైరా కళ్యాణ మండపం నందు శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది శనివారం వారి వివాహ రిసెప్షన్ వేడుక అన్నారుగూడెం గ్రామంలో అంకమ్మ దేవాలయం నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై, నూతన వధూవరులను అక్షింతలు వేసి ఆశీర్వదించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, ఆ పార్టీ మండల కార్యదర్శి దొడ్డ చిన్న శ్రీనివాసరావు, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు, వట్టి కొండ శ్రీనివాసరావు తదితర మండల నాయకులు, కార్యకర్తలు, ఆ పార్టీ యువజన నాయకులు పాల్గొన్నారు..

# మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నికల్ కళాశాల త్వరలో నిర్మాణం చేపడతాం...

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**సి కె న్యూస్, బూర్గంపాడు, డిసెంబర్ 7:** గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి నందున 10వ తరగతి వరకు చదివి పై చదువులు చదవడానికి ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల కొరకు అనేక వసతి సౌకర్యాలతో మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం నాడు కృష్ణ సాగర్ లోని గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు పదో తరగతి వరకు చదివి ఇంటర్ చదవకుండా పాలిటెక్నిక్ కోర్సు చేయడానికి సరియైన పాలిటెక్నిక్ మన జిల్లాలో లేనందున పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కృషివలన ఇక్కడ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మంజూరు అయిందని, కానీ ప్రస్తుతం ఈ కళాశాల మణుగూరులో నడుస్తుందని, ఇక్కడ కళాశాల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వ భూమి 10 ఎకరాల అవసరం ఉన్నందున రెవెన్యూ వారితో సర్వే చేయించగా 10 ఎకరాల స్థలం ఒక దగ్గర దొరకలేదని అందువలన కళాశాల నిర్మాణానికి జాప్యం జరిగిందని, ప్రస్తుతం గురుకులం కళాశాల దగ్గర ఉన్న సిబ్బంది నివాసగృహాలు పురాతనమై కూలిపోయే స్థితిలో ఉన్నందున వాటిని పూర్తిస్థాయిలో కూలగొట్టి సిబ్బంది క్వార్టర్స్ ను వేరే దగ్గర నిర్మాణం చేపట్టి ఇక్కడ ఉన్న పది ఎకరాల ప్రభుత్వ భూమిలో అన్ని రకాల సౌకర్యాలతో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం పనులు అతి త్వరలో చేపట్టి నిర్మాణం పూర్తి కాగానే మణుగూరులో ఉన్న కళాశాలను ఇక్కడ షిఫ్ట్ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం గురుకుల కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ కళాశాలలో మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారము అందుతున్నది లేనిది తెలుసుకున్నారు. విద్యార్థులు క్రీడల పట్ల ఎక్కువగా మక్కువ చూపుతున్నందున విద్యార్థుల యొక్క ఆట తీరును గమనించి అన్ని రకాల క్రీడలకు సంబంధించిన క్రీడా పరికరాలను అందజేస్తానని, విద్యార్థులు ఇష్టమైన క్రీడలలో పాల్గొని రాష్ట్రస్థాయిలోనే కాక అంతర్జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని పథకాలు సాధించి కళాశాలకు జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, కళాశాల ప్రిన్సిపాల్ దేవదాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ నాగ ముని నాయక్ మరియు పాలిటెక్నిక్ కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టిని తరలిస్తున్న హిటాచిని టిప్పర్లు స్వాధీనం, కేసు నమోదు

**సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసిన తహసిల్దార్ జ్ఞాన జ్యోతి**





**డిసెంబర్ 08 : (సీకే న్యూస్) చేగుంట :** మాసాయిపేట మండలంలోని బొమ్మరం గ్రామ సమీపంలోని ఉన్న హల్దీ వాగు నుండి గత మూడు రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు శనివారం బొమ్మరం మాజీ సర్పంచ్ శంకర్, గ్రామస్తులు అక్రమంగా మట్టిని తరలిస్తున్న సమాచారం మేరకు స్థలాన్ని పరిశీలించగా సంఘటన స్థలం వద్ద 3 టిప్పర్ లు 1 హిటాచి ఉన్నట్టు గుర్తించిన కొందరు వ్యక్తులు వెంటనే మాసాయిపేట తహసిల్దార్ జ్ఞాన జ్యోతి తోపాటు చేగుంట పోలీసులకు సమాచారం అందించారు, సమాచారం అందుకున్న మాసాయిపేట పోలీసులు, తహసిల్దార్ జ్ఞాన జ్యోతి సంఘటన స్థలానికి చేరుకొని ఎలాంటి అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న టిప్పర్లతోపాటు హిటాచిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు, తీస్తున్నారు ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ, ఎవరైనా అనుమతులు లేకుండా మట్టిని గాని ఇసుకను గాని తరలించడం చట్టరీత్యా నేరమని అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసు నమోదు చేయడం జరుగుతుందని వారు హెచ్చరించారు సంఘటన స్థలాన్ని పరిశీలించిన వారిలో ఆర్ఐ దన్ సింగ్, చేగుంట పోలీసులు. మాజీ సర్పంచ్ శంకర్, గ్రామస్తులు ఉన్నారు.

## టి ఎమ్మార్పీఎస్ నడిగూడెం మండల అధ్యక్షులుగా నరహరి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07**

సూర్యాపేట జిల్లా నడిగూడెం మండల కేంద్రంలో టిఎమ్మార్పీఎస్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో నడిగూడెం మండల అధ్యక్షులుగా కొత్తపల్లి నరహరిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ జిల్లాల రాష్ట్ర అధ్యక్షులు . చింతాబాబు మాదిగ అట్టి నియామక పత్రాన్ని చేతుల మీదుగా నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి చెందిన కొత్తపల్లి నరహరి మాదిగకు అందజేసినారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగల వర్గీకరణ జరిగిన తర్వాతనే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు , అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ మొట్ట మొదట తెలంగాణ రాష్ట్రంలోనే జరుపుతానాన్ని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలు రాష్ట్రాలలో వర్గీకరణ జరుగుతున్నప్పటికీ మన రాష్ట్రంలో జరపకపోవడం మాదిగలని మోసం చేయడమేనని ఆయన విమర్శించారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు రావూరి విజయభాస్కర్ , తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి , కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం మాదిగ , తాజా నడిగూడెం మండల అధ్యక్షుడు కొత్తపల్లి నరహరి మాదిగ , కొత్తపల్లి నాగేశ్వరరావు . కొత్తపల్లి సురేష్ , సంతోష్ , బండారి వెంకటేష్ , సుధాకర్ . తదితరులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు .

## కలెక్టరేట్ లో ప్రధమ చికిత్స కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ –7:** సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయ (కలెక్టరేట్) ఉద్యోగుల సౌకర్యార్థం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన ప్రధమ చికిత్స కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టరేట్ లో పనిచేయుచున్న వివిధ శాఖల ఉద్యోగుల కొరకు ప్రధమ చికిత్స కేంద్రం ఏర్పాటుచేసినట్లు, చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వస్తే, ఇట్టి ప్రధమ చికిత్స కేంద్ర సేవలను వినియోగించుకోవాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. డి. కళావతి బాయి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, అన్ని విభాగాల ప్రోగ్రామ్ అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్పు మార్పు అంటే ముద్రలు మార్పు, విగ్రహాల మార్పా?

- మార్పు మార్పు అంటే చారిత్రక కట్టడాల మార్పు...ఇదేనా రేవంత్ రెడ్డి
- మార్పు మార్పు అని గద్దెనెక్కి అన్ని మారుస్తుండు
- తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఒక నిరుపేద రైతు కూలీగా మార్చడాన్ని నిరసిస్తున్నాం
- దేవతలకు కిరిటాలు బంగారాలు లేవా..మరి తెలంగాణ తల్లికి ఎందుకు వద్దు
- నీకు చేతనైతే రాష్ట్ర పక్షిని మార్చు, రాష్ట్ర వృక్షాన్ని మార్చు
- కెసిఆర్ నామ జుపం లేనిది నీకు పొద్దే గడవదు
- హిరణ్యకశపునికి హరినామ స్మరణ... నీకు కేసీఆర్ నామస్మరణ రెండిట్లో తేడానే లేదు
- తెలంగాణ తల్లికి మెట్టెలు ఉన్నవి పుస్తే ఎక్కడ పోయింది
- కెసిఆర్ ప్రభుత్వంలోని తెలంగాణ తల్లి విగ్రహం ప్రజలు కవులు కళాకారులు మేధావులు ఆమోదించిన విగ్రహం
- ఈనెల 9 తారీఖున తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి నిరసనలు తెలుపుతాం
- మీడియా సమావేశంలో తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వర ప్రసాద్ రావు



**సి కే న్యూస్ షాద్ నగర్ : డిసెంబర్ 7 :**మార్పు మార్పు అంటూ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాల్సింది పోయి ప్రభుత్వ చిహ్నాలు మార్చడం, రాచరికపు భవనాల ఆనవాళ్లు లేకుండా చేయడం, చివరకు తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం, అది కూడా నిరుపేద మహిళా రైతు వ్యవసాయ పొలంలోకి వెళుతున్నట్లు ఉన్న విగ్రహాన్ని రూపొందించడం నీకే చెల్లిందని, ఏం తెలంగాణ తల్లికి కిరీటము, బంగారు నగలు, నడుముకు వడ్డాణం, పట్టుచీర ఉండవద్దా, నీ భార్య పిల్లలు ఒంటి మీద సొమ్ములు లేకుండానే తిరుగుతున్నారా అంటూ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజ వరప్రసాద్ తీవ్రంగా ప్రశ్నించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ పీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ అన్నట్టు తెలంగాణ తల్లి విగ్రహాన్ని బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయలేదని 70, 80 సంవత్సరాల నుండి కవులు కళాకారులు మేధావులు తమ అద్భుతమైన ఆలోచనలతో ప్రజలు రూపొందించుకున్న విగ్రహమే తెలంగాణ తల్లి విగ్రహం కానీ బిఆరెస్ పార్టీ తయారు చేసిన విగ్రహం కాదని తెలిపారు. ముస్లిం సోదరులందరి నానుడి ప్రకారం మాకే పైరొంకే నిచ్చే జన్నత్ హై, అంటే తల్లి పాదాల కింద స్వర్గం ఉన్నట్టు నీకు తెలియదా, దైవం కంటే కూడా తల్లి గొప్పదన్న విషయం మరచి నీకు అనుకూలంగా వున్న మీడియాతో అసత్య ప్రచారం చేస్తూ దేవత లాంటి తెలంగాణ తల్లి విగ్రహాన్ని, తెలంగాణ అస్తిత్వాన్ని మార్చే ప్రయత్నం వెనుక పెద్ద రాజకీయ కుట్ర కోణం ఉందంటూ ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ తల్లికి మెట్టెలు పెట్టినవ్, మరి పుస్తె ఎవడు మాయం చేసిండంటూ ప్రశ్నించారు. తెలంగాణ బిడ్డలు తెలంగాణ తల్లిని తమ దైవంగా భావించడం మీరు ఓర్వలేక పోతున్నారా అంటూ ప్రశ్నించారు. అదేవిధంగా 850 సంవత్సరాల కిందటి ఏకశిలా తోరణాన్ని మనం రాజముద్రంగా తీసుకుంటే దానిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. రాచరిక చిహ్నాలు ఉండనీయం అని మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుల్లారా సాక్షాత్తు ప్రధానమంత్రి జండా ఎగరవేస్తున్న ఎర్రకోట రాచరిక చిహ్నం కాదా, ఉస్మానియా హాస్పిటల్ రాచరిక చిహ్నం కాదా, చార్మినార్ రాచరిక చిహ్నం కాదా, ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న భవనం రాచరిక చిహ్నం కాదా అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కొత్త రాష్ట్రానికి అవసరమైన అన్ని రకాల వసతులు సదుపాయాలు, ప్రభుత్వ ముద్రలు, తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేసుకోవడానికి అవసరమున్న ఆ సందర్భంలో అప్పటి ప్రభుత్వం వాటన్నింటినీ ఏర్పాటు చేసింది కానీ, మీలాగా కేసీఆర్ మీద కక్షతో ఆయన ఏర్పాటు చేసిన ఆనవాళ్లను తుడిచేస్తాననడం, మీకు దమ్ముంటే రాష్ట్ర పక్షి పాలపిట్టను, రాష్ట్ర వృక్షం జమ్మి చెట్టును మార్చండి చూస్తామంటూ హెచ్చరించారు. భరతమాతకు కిరీటం లేదా, ఇందిరాగాంధీ హయాంలో భరతమాతకు గుడి కట్టలేదా, పక్కనే కర్ణాటకలో కన్నడ మాతాకు నగలు, తమిళనాడులోని తమిళ తాయి కి దేవత స్వరూపం లేదా, అన్ని రాష్ట్రాల వారికి అన్నీ ఉన్నప్పుడు మరి మన తెలంగాణ తల్లికి కిరీటము నగలు వడ్డాణము పట్టుచీర ఎందుకు ఉండొద్దు అంటూ ప్రశ్నించారు. 1953లో అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగంతో ఏర్పడ్డ ఆంధ్ర రాష్ట్రానికి ఏర్పాటయిన తెలుగుతల్లి విగ్రహం ఉమ్మడి రాష్ట్రం తో పాటు ప్రస్తుతం అలాగే అధికారిక చిహ్నంగా కొనసాగడం లేదా అని ప్రశ్నించారు. గత పదేళ్ల కాలం పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టినప్పుడు, తెలంగాణ చిహ్నమైన తెలంగాణ తల్లి విగ్రహం కడు నిరుపేద రైతు గానే మిగిలిపోవాల్నా అంటూ ఎద్దేవా చేశారు. అంతెందుకు నీ ప్రభుత్వం ఏర్పడ్డాక మహాలక్ష్మి పథకం ఏర్పాటు చేస్తున్నావ్ కదా మరి మహాలక్ష్మి దేవత కాదా, ఆమెకు కిరీటం ఉండదా అంటూ రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి కొత్త విగ్రహాన్ని, రేవంత్ రెడ్డి కోతి చేష్టల్ని తెలంగాణ సమాజం గ్రహిస్తుందని, గమనిస్తుందంటూ రేవంత్ రెడ్డికి భయపడి నోరులు మూసుకున్న మేధావులు దీనికి సమాధానం చెప్పాలని ఆయన మేధావులను కోరారు. ఏ మతంలోనైనా తల్లి అందరికీ దేవత లాంటిదని అలాంటి తల్లి స్థానాన్ని కించపరచకుండా కాంగ్రెస్ నాయకులు నడుచుకోవాలని, అంతెందుకు మేరీమాత విగ్రహానికి కూడా కిరీటం లేదా అని ప్రశ్నించారు. కంచు విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ తెలంగాణ తల్లిని నాలుగు గోడల మధ్య బంధించడం భావ్యం కాదని, అది ఎప్పటికైనా తుప్పు పడుతుందని, ఈనెల 9వ తేదీన జరిగే నూతన తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు నిరసనలు తెలుపుతూ పాలాభిషేకం చేస్తామని ఈ సందర్భంగా రాజ వరప్రసాద్ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆయనతోపాటు బీఆరెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి

కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ పద్మావతి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07:**యువత స్వయం శక్తితో ఎదగాలని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి అన్నారు

హుజూర్ నగర్ మిర్యాలగూడ రోడ్డులో గల ఫేమస్ బేకరీ మరియు పార్టీ హోల్ ప్రారంభోత్సవానికి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డితో పాటు, మున్సిపల్ చైర్మన్ గెలి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ లు కలిసి ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత ఏదో ఒక రంగంలో వ్యాపార రీత్యా స్థిరపడి వారు లాభాలను అర్జిస్తూ , పదిమందికి సాయం అందిస్తూ వ్యాపారంలో రాణించాలని వారు ఆకాంక్షించారు, బేకరీ తయారుచేసే తిను బండారాలను క్వాలిటీకి ప్రాధాన్యత ఇస్తూ వ్యాపారం చేసు కోవాలని వారు కోరారు.

## ముదిరాజ్ సంఘనాయకులు, బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**డిసెంబర్ 08 (సీ కే న్యూస్ ),చేగుంట :** చేగుంట మండల్, ఇబ్రహీంపూర్ గ్రామానికి చెందిన,గుర్రాల యాదయ్య ముదిరాజ్, గత 20 సంవత్సరాలుగా అనారోగ్యానికి గురై శనివారం అకాల మరణం చెందాడు, ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి తలారి బిక్షపతి ముదిరాజ్, చేగుంట మండల అధ్యక్షులు బెదర బోయిన నాగభూషణం ముదిరాజ్, మృతుని కుటుంబాన్ని పరామర్శించి,వారికి నగదు 5100 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బెదరబోయిన మల్లేశం ముదిరాజ్ , గ్రామ అధ్యక్షులు అక్కల మహేష్ ,గుర్రాల రాములు, బెదరబోయిన చంద్రం, బేగంపేట జగదీశ్వర్, బెదరబోయిన ఆంజనేయులు, నీల స్వామి, గుర్రాల నాగరాజు, గుర్రాల రాజు, పిట్ల నర్సింలు, ఇందూరు పోచయ్య ,చౌదరి నర్సింలు, కుల పెద్దలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## సీనియర్ కళాకారుడు దొంతగాని సత్యనారాయణ ను సన్మానించిన

పాన్ ఇండియా సాంస్కృతిక సంస్థ

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 07:**

విజయవాడ హోటల్ ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు పాన్ ఇండియా సాంస్కృతి సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ సామాజికవేత్తల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాకారులను, సమాజసేవ కార్యకర్తలను,డాక్టర్లను, కార్మికులను ఘనంగా సత్కరించడం జరిగింది.

హుజూర్నగర్ రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ ను పాన్ ఇండియా సాంస్కృతి సంస్థ వారు అద్దంకి రాజావారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా కార్యక్రమంలో ముందుగా రంగస్థలం దొంతగాని కళాబృందం ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి ప్రదర్శనను తిలకించిన ఆహుతులందరూ కళాకారులను ప్రశంసించారు.

నృత్య ప్రదర్శనలు ప్రదర్శించిన కళాకారులు సిహెచ్ నాగయ్య, దొంతగాని మణిదీప్, దాసరి సుకన్య, బీరవోలు అఖిల, డాన్స్ మాస్టర్ వీరబాబులను శాలువాతో సత్కరించారు.

## నియోజకవర్గ అభివృద్ధి పై ఎమ్మెల్యే సమావేశం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 07,**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవ సంబరాలను నిర్వహిస్తున్నది ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గం అభివృద్ధిపై విలేకరుల సమావేశం స్థానిక ఇల్లెందు క్లబ్ నందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఈ సంవత్సర కాలంలో ఎన్నో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేపించి ప్రజలకు ప్రజాపాలన అందించడంలో విజయం సాధించామని ఎన్నో వేల కోట్ల రూపాయల నిధులను నియోజకవర్గ ప్రజలకు అందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తమ ఇబ్బందులను తన దృష్టికి తెలియజేసిన వెంటనే అధికారులను సంప్రదించి ఆ సమస్యలపై దృష్టి సారించి ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివ సైదులు, నాయకులు కాటబోయిన నాగేశ్వరరావు, తరుణ్ రెడ్డి, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బత్తిని నాగేష్ గౌడ్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 7.**

మండల పరిధిలోని అరూరు గ్రామానికి చెందిన బత్తిని నాగేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినారు గురు స్వామి మురళి స్వామి మాట్లాడుతూ ప్రతి యేటా.దాతలు ముందుకు వచ్చి అయ్యప్పలకు అన్నదానం చేయడం అభినందనీయమన్నారు. అన్నదానం చేసిన గురుస్వామి నాగేష్ ను అయ్యప్ప స్వాములు అభినందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు ఎల్లంకి మురళి చారి రాములు జంగయ్య జగన్ భాస్కర్ వెంకటాచారి బ్రహ్మాచారి అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు

## నెరవేరిన ఖమ్మం ప్రజల దశాబ్దాల కల..



- సారధినగర్ - మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభించిన మంత్రి
- నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు..
- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, డిసెంబర్ -7:**

నగరాభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, నగర మేయర్ పునుకొల్లు నీరజ లతో కలిసి రూ. 190 లక్షల మునిసిపల్ నిధులతో ఆధునీకీకరించిన సారధినగర్– మామిళ్ళగూడెం రైల్వే అండర్ బ్రిడ్జి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేద ప్రజలకు ఉపయోగపడాలని, తాను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే, రైల్వే అధికారులను కలిసి రైల్వే అండర్ బ్రిడ్జి మంజూరు చేసుకున్నట్లు తెలిపారు. తర్వాతి ప్రభుత్వం లో ఉండగా, నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసుకున్నట్లు తెలిపారు. తిరిగి గత సంవత్సరం పనులు చేపట్టి, సంవత్సర కాలంలోనే పట్టుబట్టి, సమస్యలు పరిష్కరించి, పనులు పూర్తి చేసుకొని ఉపయోగంలోకి తెచ్చుకున్నామన్నారు.

నగర ప్రజలే కాక, జిల్లా ప్రజలకు వెలుగుమట్ల పార్క్ ఒక మంచి సందర్శన స్థలంగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపట్టామని అన్నారు. నగరానికి దగ్గర్లో 500 ఎకరాల స్థలం దొరకడం జిల్లా ప్రజల అదృష్టమని తెలిపారు. ఖమ్మం ఖిల్లా ను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి రోప్ వే మంజూరు చేసుకున్నట్లు, ప్రతిరోజు ఖిల్లా నుండి పట్టణ ప్రాంతాన్ని సందర్శించే విధంగా కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు.

ప్రజలు ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలంటే పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని మంత్రి అన్నారు. కుటుంబ సభ్యులు ఏ జబ్బులకు గురికాకుండా ఉండాలంటే పరిశుభ్రంగా ఉంచాలని, దీనిపై మునిసిపల్ అధికారులు, సిబ్బంది ఇంకా శ్రద్ధ పెట్టాలని అన్నారు. ఖమ్మం పట్టణం ఇతర పట్టణాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి తెలిపారు.

పట్టణీకరణ బాగా జరుగుతుందని, గ్రామీణ ప్రజలు బ్రతుకుదెరువు కోసం, వైద్యం, సౌకర్యాల కోసం పట్టణాలకు వస్తున్నారని, ప్రతి సంవత్సరం పట్టణ జనాభా పెరుగుతుందని మంత్రి తెలిపారు. మునిసిపల్ కార్పొరేషన్ బాధ్యతగా, భవిష్యత్ తరాలకు వీలుగా మాస్టర్ ప్లాన్ చేపట్టాలని, క్రమపద్ధతిలో పట్టణాల అభివృద్ధి చేపట్టాలని, లేకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు.

మురికికూపంగా ఉన్న ఖమ్మం ఇప్పుడిప్పుడే తేరుకుంటుందని, అభివృద్ధికి నిధులు, ప్రజల సహకారం కావాలని మంత్రి అన్నారు. నష్ట పోయే ప్రజలకు అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని మంత్రి తెలిపారు. ఇటీవలి వరదల్లో సర్వం కోల్పోయి, నరకయాతన అనుభవించి, కట్టుబట్టలతో ప్రజలు వచ్చినప్పుడు చాలా బాధ కలిగినట్లు మంత్రి అన్నారు. మనం చేసిన కర్మలతోనే ఈ పరిస్థితి వచ్చినట్లు, నాలాలు, అలుగులు పూడ్చామని, అన్నిటిపై కట్టడాలు కట్టి, నీరు పోకుండా చేస్తే, నీరు మన ఇండ్లలోకి వచ్చిందని అన్నారు. రోడ్ల విస్తరణ, కాల్వలు త్రవ్విన భవిష్యత్ కోసం చేపడతామని, ప్రజల సౌకర్యాలు, సంతోషానికి కృషి చేస్తామని మంత్రి అన్నారు.

పోలీసులు లా అండ్ ఆర్డర్ నిర్భీతిగా, నిక్కచ్చిగా చేపట్టాలని, డ్రగ్స్, గంజాయిపై పకడ్బందీ నియంత్రణ చేయాలని మంత్రి అన్నారు. ఉన్నతాధికారులు వారానికి ఒకసారి సమావేశమై, జిల్లాలో సమస్యలు, చేపట్టాల్సిన పనుల గురించి చర్చించుకుని, అభివృద్ధి, సంక్షేమం కొరకు ఏం చేయాలో ప్రణాళిక చేసి, కార్యాచరణ చేయాలని, జిల్లా సస్యశ్యామలంగా, అన్ని వర్గాల వారు అన్నదమ్ముల్లా కలిసి వుండేలా తోడ్పాటు అందించాలని మంత్రి అన్నారు.

కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, 50 శాతానికి ఎక్కువ జనాభా పట్టణాల్లో నివసిస్తుందని అన్నారు. జిల్లాలో సర్వే పూర్తి చేసుకున్నట్లు, జనాభా 27 లక్షలు ఉండగా, కార్పొరేషన్ జనాభా సుమారు ఆరున్నర నుండి ఏడు లక్షల వరకు ఉంటుందని అన్నారు.

ప్రణాళికాబద్ధంగా మాస్టర్ ప్లాన్ ఏర్పరచుకొని, పట్టణాల అభివృద్ధి చేయాలని, రోడ్లు, వీధి వ్యాపారులు, వసతులు, గ్రీన్ స్పెస్ లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పట్టణంలో ప్రతి సౌకర్యం అద్భుతంగా అందించాలని, ఆసుపత్రుల్లో చికిత్స, డాక్టర్ల వ్యవహారశైలి, అందుబాటులో మందులు, రోగులకు సేవలు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం, టీచర్ల హాజరు అన్ని అంశాలపై దృష్టి పెట్టామన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కుపై దృష్టి పెట్టి, ప్రజలు సందర్శించేలా ప్రణాళిక చేపట్టామన్నారు. మధ్యాహ్న భోజన పథకానికి సెంట్రలైజ్ కిచెన్ పెట్టి, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు చేపట్టామని,

12 పాఠశాలల్లో వుయ్ కెన్ లర్న్ కార్యక్రమం చేపట్టి మన పిల్లలకు స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పడానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక చేశామన్నారు. ఒక పెద్ద ప్రణాళిక పెట్టుకున్నప్పుడు, చిన్న చిన్న అంశాలపై దృష్టి పెట్టే అవసరం ఉంటుందని, అటువంటి దూరదృష్టి, ఆలోచనతో మంత్రివర్యులు మార్గదర్శనం చేస్తున్నారని అన్నారు.

ఇది అండర్ బ్రిడ్జి ప్రారంభం అయినా, ఎంతో అవస్థలు పడుతున్న ప్రజల అవసరాలు తీర్చడానికి పెట్టుకున్న కార్యక్రమం అని అన్నారు. నిజంగా అవసరం ఎక్కడ ఉందో గమనించి పెట్టుకున్న అద్భుతమైన ప్రక్రియ అని, ఇంకా అవసరాలు త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, కార్పొ

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు ఆపాలని భారీ ర్యాలీ.




**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 7.**బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న దాడులతోపాటు ఆక్రమ అరెస్టులను వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తూ హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ అయ్యప్ప దేవాలయం నుంచి కాషాయ జెండాలతో నినాదాలు చేస్తూ పోస్ట్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీగా వెళ్లారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచానికి సేవా భావాన్ని కృష్ణతత్వాన్ని ప్రబోధిస్తున్న ఇస్కాన్ సంస్థ బాధ్యులు చిన్మయ కృష్ణ దాసును అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు హిందువుల పట్ల బంగ్లాదేశ్ ప్రభుత్వ తీరును ఖండించారు బంగ్లాదేశ్ లో హిందువులను రక్షించాలని ఆక్రమ అరెస్టులను ఆపాలి అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో చిట్టేడి అభితేజ్ రెడ్డి గుండా సందీప్ బందారపు రాములు రావుల పద్మా రెడ్డి కుంభం మహేష్ మైసోల్ల హరీష్ అయ్యప్ప గురు స్వాములు ఎల్లంకి మురళి చారి దాసోజు వెంకటాచారి మంచోజు బ్రహ్మాచారి రాములు జంగయ్య భాస్కర్ జగన్ అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు